Regd No. N. 45 / M. 3813

102802

వెల ఒక అణా

గోలకొండపత్రిక



సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర వైశాఖశు॥ ౫ (౨౭-౬-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౬౯

★
శత్రుసేనలు
ఈజిప్టు సరిహద్దు
దాటుట
★

★
పోర్చుగల్లుపై
జర్మనుల ఒత్తిడి

గ్రీసు ప్రధాననగరంలో జర్మను పతాకారోహణము

గ్రీసునుండి ఆఫ్రికాకు బ్రిటిషు సేనల తరలింపు

గ్రీసులోనికి సహాయమునకై వచ్చిన బ్రిటిషు సామ్రాజ్య సేనలలో ఎక్కువభాగము క్షేమముగా ఆఫ్రికాకు చేర్పబడినట్లు తెలియుచున్నది. [illegible]

క్రేటేవారి ఆక్రమణము

[illegible]

నిష్ఫలము

[illegible]

బ్రిటనులోను, ఆస్ట్రేలియాలోను ఈ ఆక్షేపణలకు ప్రభుత్వపక్షమున చెప్పిన సమాధానములు గత సంచికలో చూచియున్నాము. [illegible]

హంగేరి రీజెంటు హిట్లరును దర్శించుట

[illegible]

క్రోషియాలో యూదుల పీడనము

[illegible]

రుమేనియాపై జర్మను ఒత్తిడి

[illegible]

టర్కీ అధ్యక్షుని స్వర్గప్రయాణము

[illegible]

వరకులకోరుచున్నట్లు వదంతిగానున్నది. [illegible]

మధ్యధరాసముద్రములో బ్రిటిషు ప్రేలుడు మందులు

[illegible]

హిట్లరుయొక్క తరువాతయెత్తులు

[illegible]

పాకిస్థాన్ కన్యక

రాజేంద్రప్రసాదు—భాయీసాబ్ కన్యకను చూడనియ్యి. కుంటిదో గుడ్డిదో చూడకుండా యెట్లువరించేది-

జనాబ్ జిన్నా—ఘోషా! ఘోషా!! చూడకూడదు. మొదలు ప్రేమించినాను, వరించినాను, అనిచెప్పు. తర్వాత కొన్ని కొన్ని చూపిస్తానుగానిలే!

[illegible]

ఆఫ్రికాలో యుద్ధము

[illegible]

లేదులలో పోరాటమువకు రాగా బ్రిటిషు సేనలు జర్మను సేనలను అపారనష్టముతో తరిమి వేసినవి. అబిసీనియాలో ఫుల్లిరంగమున [illegible]
౭ వ పేజీ చూడుడు

చెలికట్ట

రైతులపై మా పట్వారీల దౌర్జన్యములు

ఈ గ్రామము నల్లగొండ తాలూకాకు పదునెనిమిది మైళ్ళ దూరమున యున్నది. దీని జనసంఖ్య సుమారు (౧౦౦౦) ఈ గ్రామము పట్టాభూమి దాదాపు ముప్పావువరకు మా పట్వారీలది. తక్కిన కొన్ని యితరులది కలదు.

ఈ గ్రామములో నరసయ్య, మరియు గురుసయ్య అను ఇరువురు రైతులు గ్రామపు హిస్సేదారు పట్వారివద్ద ఖుష్కి మరియు తరిభూములను కొని దాదాపు ౭ సంవత్సరములు కావచ్చెను. వాటిగురించి ఆదాలతు ముఫస్సల్ నల్లగొండలో మూడు సంవత్సరముల క్రిందట డిక్రీదారికి పట్టాకొరకు తహసీల్ లో వ్యవహారం జరుగుచుండెను. ఆటి భూములగురించి పైయిరువురి రైతులపై ఆదాలతు ముఫస్సల్ లో ఈ విధంగ చేసిరి "అట్టి భూములు పండ్రెండు సంవత్సరములనుంచి మా స్వాధీనములో యున్నవి కాని ౧౩౪౯ ఫ లో పైరైతులిరువురు దౌర్జన్యముగ స్వాధీనపరచుకొని సేద్యము చేయుచున్నారు. ఇంతవరకు మేము మా హిస్సేదార్లు విభాగము కాలేదు"

పట్వారీలు విభాగస్థులై దాదాపు పదిసంవత్సరములు అయినది. భూములు కొనినప్పటినుండి రైతులే స్వయముగ సేవనము చేయుచు సర్కారి రఖము చెల్లించుచుండిరి. సర్కారి రఖము చెల్లించినప్పుడు పట్టెదార్లకు సర్వే నెంబరు, ఖాతనిషాణ మొదలగునవి వేయక ఇన్ని రూపాయిలు ముట్టిన వనిరశీదు యిచ్చురు. దీనిలోయున్న లాభమంతయు అందరికి తెలిసినవిషయమే. ఇక చిన్న అసామీలకు కబుల్ దార్లకు రశీదు లెయిచ్చరు. వారు వారి బాధల నుంచి భయపడి ముందు చేసుకు నేటందుకు భూములు ఖవుల్ లకు ఇత్తురో ఇవ్వక పోవుదురో అని భయముచేర రసీదు అడుగరు. పట్వారీలు అడిగినంత రఖము ఖర్చులతో సహా చెల్లించి దుఃఖముతో దేవుడాయని ఇంటికేగుదురు. రఖము చెల్లించి ఖర్చులు ఇవ్వకుంటె రఖము తిరుగ ఇచ్చి వాడెటువంటివాడైనను దూషించి మీద ఒండలు పెట్టుదురు. విద్యావిహీనులగుటచే వారికి తహసీల్ లో చెల్లించేది తెలియదు.

ఇదియొకాక చెర్వు క్రింద ఒక భావి దానిలో ముప్పావు పట్వారీలది. న్ను పావు ఈ యిరువురి రైతులది యుండెను. దానిగురించి రైతులు ఒక సంవత్సరము పశువులు లేనందున పట్వారీకే చేసుకొమ్మని చెప్పిరి. రెండవ సంవత్సరము చేసుకొంటమని రైతులు అడుగగ మీరు వేసంగి కోతలు అయ్యినట్టుగ వెంటపాచ్యకముందు చెప్పలేదు నేను ముందుకదులు దుఆని చెప్పెను. అందుకు వారు అంగీకరించి ఈ సంవత్సరము అడుగగ పట్వారిగారు ఈ విధముగ చెప్పిరి "మీ యిష్టముంటే నేను దానికి బదులు ఒక భూమిని చూపించెదను. అది మీకు యిష్టమున్న లేకున్న తీసుకోవలయును. లేకుంటె మూడు సంవత్సరములు నేను చేసుకొని ఒక సంవత్సరము మీకు వదులుదుమని చెప్పిరి" అందుకు రైతులు మాకు ఒక్క సంవత్సరం చెసే శక్తిలేదు. మేము పదావరఖము భరింపజాలము. మాకు మా పాలుకు వచ్చే అంత పంచి ఇవ్వుమని కోరినందున నేను ఇవ్వనని నిరాకరించిరి.

ఇదియొకాక కొయకుపోట ఒక్కొకటికి మా పెదుగడ్డి కుండెదు ఇవ్వడు వసూలుచేయుదురు. ఇక వెట్టిచాకిరిగురించి ఎంతవుండేది మీరే ఊహించుకోగలరు.

ప్రభుత్వమువారు యిటీవ రైతులపై దయయుంచి సంబంధించిన అధికార్లను పరిశోధన గురించితో ఇక ముందు ఇట్టివి జరుగకుండ వారిపైక తిన చర్య గైకొని ఈ సంవత్సరము రైతులకు ఏమాత్రము నష్టము కలుగకుండ పావుతీల పరిశోధన ప్రతిశీస్తు చేయించగలరని ప్రార్థన

ఇట్లు
గుత్త వెం రామకృష్ణారెడ్డి

గ్రంథాలయ స్థాపనము ప్రభుత్వానుమతి యవసరము లేదు

౧౭–ఖుర్దాదు ౧౩౫౦ గోలకొండపత్రికలో శ్రీ బింజనేయ గ్రంథాలయ పునరుద్ధరణ" అను శీర్షికతో గ్రంథాలయస్థాపనం జరిగినట్లును ఆజ్ఞానికై పోలీసువారు యజమానులను తీసుకొంటిరా" యని గ్రంథాలయముగల యింటియజమానిని అడుగుచున్నట్లు ప్రకటింపబడినది.

ఇంతకుముందు నేక సార్లు యీవిషయము ప్రకటింపబడుటయు మా సంఘపక్షమున గ్రంథాలయములకు ప్రభుత్వానుమతి అవసరము లేనట్లును ప్రకటించుటయు జరిగినది. ప్రభుత్వము వారు గ్రంథాలయములను స్థాపించిన మాటున్నత్తోనే స్థాపించాలిగాని లేకపోతే ఎనికిరాదని రూఢి ముగ ఆజ్ఞలనయింతవరకు నియమపూర్వముగా ఇచ్చినట్లు యే విషమగు వార్తయు లేదు. గ్రంథాలయస్థాపకులీవిషయమును గ్రహించి సాధారణోద్యోగులు తెలియక ప్రశ్నించినపుడు వారే యాధారముతో విచారించుచున్నారో లిఖితరూపముగా తెలిసికొని మాకు తెలియపరిచిన సంఘముద్వారా మేము ప్రభుత్వముతో అనువగు వ్యవహారమును జరిపి నిజమును ప్రకటింతుము.

విజ్ఞానమును ఒక్క పాఠశాలల రూపముననే గాక అనేక విధముల వృద్ధి చేయవలయును అని మొన్న నైజాం ప్రధానామాత్యులగు శ్రీ సర్ అక్బర్ హైదర్ నవాజ్జంగు గారు దోగ్నకల్లు పాఠశాలా ప్రారంభోత్సవంలో తెలవిచ్చారు కూడాను. గ్రంథాలయములు విజ్ఞానశాఖలోనివేయని గ్రంథాలయస్థాపకులు విపరీత ప్రశ్నలు అడిగిన శాంతులుగానవచ్చు చెప్పవలయును. విద్యాశాఖకు చెందని కొన్నతోద్యోగుల క్రింది అధికారులవల్ల యిటువంటియిబ్బందులు జరుగకుండా మాచుచుండవలయును.

పండిత రామానుజస్వామి
నిజాంరాష్ట్ర ఆంధ్ర గ్రంథాలయ సంఘ కార్యదర్శి

సదాశివపేట

శోకసభ

ఆర్యసామాజికులను గొప్పసన్యాసులునగు స్వామి సర్వదానందులవారు పరమపదించినందుకు ఏప్రిలు ౧౫ తేదీన సాయంకాలము ౭ గంటలకు ఇక్కడి ఆర్యసమాజమువారు సభచేసి శోకతీర్మానము నామోదించిరి. ఈ స్వాములవారు తమ ౧౫౦ సం ల జీవితమున వైదికధర్మసేవకై చాల పాటుబడిరి.

ఆర్యసమాజవ్యతిరేక పు
కేకలకై నిర్బంధము

ఇక్కడ ఏప్రిలు ౧౦వ తేది రాత్రి ౧౦ గంటలకు కొందరు గొల్లబీర్లవాండ్లు మల్లన్న దేవునికి ధ చెప్పుకొనుచు దగా అక్కడకు కొందరుపోయి వారిని బెదరించి "ఆర్యసమాజ్ ముర్దాబాదు" అను దనికలకంత పెటెరి వారు భయపడి, చేయునది లేకవారి నిర్బంధమున "ఆర్యసమాజ్ ముర్దాబాదు" అని పలుమారులు అరచిరి. అసమయంలో పోలీసులు కొందరు అచట ఉండిరట.

ఊరుతెలపలకు స్నానాదులకై పోవు ఆర్యబాలకులను కొందరు ధూర్తులడ్డగించి, మిమ్ముల నచంపుదుమనియు, మీయిండ్లు, దుకాణములు కాల్చివేతుమనియు భయపెట్టుచున్నారు. హిందువులు చాలా భయగస్తులైయున్నారు.

మతసభలలో అధికారులతోడ్పాటు

స్థానిక ముస్లిముల "జష్నె మేలాదున్నబీ" గ్రామంతెలపల బంద్లబాటలో జరిపినారు. ఈ సభకుగాను లోకల్ ఫండు సఫాయి అధికారులు శ్రద్ధతీసుకొని స్థలపారిశుధ్యముచేయించిరి. పోలీసువారు, ఉపాధ్యాయులు మున్నగువారు కడు శ్రద్ధతో పనిచేసిరి. ఈ విధముగా మతోత్సవములలో అధికారులు ప్రజలకు తోడ్పడుట మంచిశుభసూచకమని తలతుము.

సదాశివపేట ఆర్యసమాజమంత్రి

చేనేతకూలీల సౌకర్యానికై ప్రయత్నము

సూర్యాపేట, ఏప్రిలు ౨౦

(స్వ వి)

బురక చెర్ల గ్రామము సూర్యాపేట తాలూకాలో చేరినది. ఇచ్చట మరియు చుట్టుపక్క గ్రామాలలో ౭౦ చేనేతమగ్గములు నడుపబడుచున్నవి. స్థానిక ప్రముఖ ఉత్సాహికులగుటచే ప్రతి మిండి నుండి స్వదేశినూలు తెప్పించి నేయుచున్నారు. నెలకు ౫౦౦ రూపాయలు చేనేతకూలీలకు లభిస్తున్నవి. ఇట్లు ఆ గ్రామములోని నిరుద్యోగితతొలగించబడుచున్నది. దీనివృద్ధిగావించుటకై శ్రీ కె పాపిరెడ్డిగారు, శ్రీయుత పట్టాభి సీతారామయ్యగారితో మాట్లాడిరి. శ్రీ వారు కొన్ని రాట్నముల సహాయముచేస్తామని వాగ్దానముచేసి స్థానిక పారిశీలనకై వచ్చెదమనిరి. కానిమన నిజాం రాష్ట్రాంధ్రులదురదృష్టముకలనవారు ప్రస్థ జన్మస్థానమునుండి వలసివచ్చుటచే రాజాలక పోయిరి.

ఈ గ్రామమును ఇంత వృద్ధికి తెచ్చుటకు కారకులు, ఉత్సాహవంతులైన దేశభక్తులు శ్రీ కె పాపిరెడ్డిగారే.

హరిజనులకు నీటిసౌకర్యము

హరిజనులకై నడివీధిలో ఒక నూయి త్రవ్వించబడినది. ఇట్లు అవాధులకు ఎంతయో సహాయము చేకూరుచున్నది. ఇదివరకు వీరినీటివసతులు చాలాకష్టముగానుండెను. ఈ గ్రామమునకు రెండు మైళ్ళలో నుండు బావినుండి కష్టపడి నీళ్ళు తెచ్చుకొనుచుండెడివారు. నేటికి వారి శ్రమలు తీరినందులకు ఆ గ్రామ నాయకులెంతో అభినందనీయులు.

మహబూబునగరజిల్లా నాల్గవ ఆంధ్రమహాసభ

తేది ౯–౫–౫౦ సరియగు వృష స॥ వైశాఖ బ ౪ లు బుధవారము మక్తల్ తాలూకా ఆత్మకూరు సంస్థానము లో చేరిన బంద్రపల్లి గ్రామమున నాలుగవ మహబూబునగరజిల్లా మహాసభజరుగుచున్నది. దీనికి మానుకోట వాస్తవ్యులు శ్రీ వెంకటనారాయణరెడ్డిగారు అధ్యక్షతవహింతురు. ఆహ్వానసంఘమువారు మహాసభసన్నాహములు శ్రద్ధతో జరుపుచున్నారు. బంద్రపల్లి గ్రామము దేవరకదర రైల్వేస్టేషనుకు మూడుమైళ్ళ దూరమునందున్నది. మహబూబునగరమునుండి అక్కడికి బస్సువసతి గూడనున్నది.

మహబూబునగరము జిల్లాకు సంబంధించిన సమస్యలపై తీర్మానములు పంపదలచుకొన్నవారు జిల్లా కార్యాలయమునకు ౫ తీదు ౧౩౫౦ ఫ వరకు తీర్మానములు పంపవలెననికోరుచున్నాము. ఈ తేదీవరకు పంపబడిన తీర్మానములే చిత్తుతీర్మానములలో చేర్చబడును.

తెలంగాణలో స్థిరనివాసముండి ఆంధ్రులమని చెప్పుకొనువారు, ఆంధ్రము మాతృభాషగల వారు నియమావళి ప్రకారము రెండురూపాయలు చెల్లించి ప్రతినిధులుగా మహాసభలో పాల్గొనుటకు అర్హులైయున్నారు. ప్రతినిధి రుసుములు జిల్లా కార్యాలయమునందు కాని ఆహ్వానసంఘమునకు కాని ప్రతినిధి రుసుము చెల్లించి తమపేర్లు ప్రతినిధిపట్టీలో చేర్చగలరని మనవి.

పి హన్మంతరావు,
జిల్లా సంఘ కార్యదర్శి.

అఖిలభారత తెలుగు మున్నూరువారి స్థాయిసంఘము

అధ్యక్షుల ఎన్నిక

(స్వవి)   హైదరాబాదుదక్కన్

౧౩ఖుర్దాదు ౧౩౫౦ఫ

నిన్న జరిగిన రాజ్యప్రతాపగిర్జి కోటియందు స్థాయిసంఘసభ్యుల ఎన్నికసభ సమావేశమైన ది. అన్ని జిల్లాలలోనుండి పలుకుబడిగలకుల పెద్దలు వచ్చియుండిరి కాపుసంఘము సభయు ను మండలివారు ధనముచేసియుండిరి శ్రీయుత లింగముపల్లి వెంకటస్వామిగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి కార్యకారిణికి నివేదికను బొజ్జంగా రు చదివిరి, మిట్టా లక్ష్మీనర్సయ్యగారు నాగపూరు లో జరిగిన అఖిలభారత తెలుగు మున్నూరువారి మహాసభలో తీర్మానించిన ముఖ్యతీర్మానములను సభలో చదివివినిపించిరి ఆటుతరువాత ఎన్నికల విషయము బొజ్జంగారు వ్యాఖ్యానముచేసిరి దీని తర్వాతను స్మారకసభతీర్మానములు అధ్యక్షుల వారు ప్రవేశపెట్టిరి

(౧) శ్రీ ప్రభుత్వరేణ్యుని మాతృయొక్క మృత్యువునకు మాకులమువారికందరికి చాలవ్యసనము గల్గినదనియు మరియు వారి ఆత్మకు శాంతిప్రసాదించుగాకయని సభ్యులందరును నిల్చుండి ప్రార్థనలు జరిపిరి.

౨. బొంబాయిలో మకుటముతోనైన తెలుగు మున్నూరువారు (పెట్టుబడి ఉత్పత్తిశాస్త్యకులైన బా లి పెట్టి భూమయ్యగారి మృత్యువునకు ఈసభవారు సానుభూతిమాపుచున్నారు పిదప సభవారి మిట్టా లక్ష్మీనర్సయ్యగారు బొంబాయినుండివచ్చిన ఉత్తరప్రకారము హైదరాబాదులో నుండు కాపు సంఘమునకు మున్నూరుకాపు సంఘమును ఎన్నుకొనబడు స్థానములను కాపుసంఘమునకు రెండును మున్నూరుకాపుసంఘమునకు రెండుస్థానములు ప్రకారము ఎన్నుకొనుటకు సూచించియున్నారు. కాపునమయముతోడా అట్లుజరుపవలెనని, కాని పై బొంబాయివారిఉత్తరమునువ్యతిరేకముగా శ్రీ అంజయ్యగారు, "కాపుసంఘము, మున్నూరుకాపుసంఘము" అను భేదములతో అవసరములేదనియు, ఈసభ ఎంచుకొన్న వారితోనే ఎన్నిక జరుపవలెననియు తీర్మానముతేగా దానిని అందరును ఏకగ్రీవముగా ఆమోదించిన తదుపరి ఎన్నికలుజరిగెను. వెంకట బొజ్జ నరసింహులుగారిని మిట్టాలక్ష్మీనర్సయ్య పెద్దినర్సయ్య, వెంకటస్వామి, కిసిసత్తయ్య, శ్రీ పహరంగయ్య, పేరిజగన్నాయకులు డీ ఆర్ బాబయ్య, పొన్నాల నాగేశ్వరస్వామిగారు, పొన్నాల నారాయణస్వామిగారు మాణిక్యరావు గార్లు అధ్యక్షులుగానున్నారు. మిట్టాలక్ష్మీనర్సయ్యగారి-రెడ్డి పెద్దినర్సయ్యగారికి పేరిజగన్నాయకులుగారి-కి బొజ్జ ...వి ఓట్లువచ్చినటుగా అధ్యక్షుల తెల్పుచు ఈనాటి సభ చాలగొప్పదనియు యిదివరకెన్నడునిట్టిసభ యెన్నడుజరుగలేదనియు ముందు మన కులముయొక్క ఉన్నతి అగుపడుచున్నదనియు సభనుముగించిరి అధ్యక్షులవారికి కృతజ్ఞత మిట్టాలక్ష్మీనర్సయ్యగారు తెల్పిరి

నిమ్నజాతి సభ

నాయకుల కుస్తీ

సికింద్రాబాదు(దక్కన్) ఏప్రిలు ౨౫

౨౨-౪-౪౧నాడు సికింద్రాబాదుస్టేటు డిప్రెస్డ్ క్లాసుఅసోసియేషన్ అనే పొడవైన ఇంగ్లీషు పేరు పెట్టుకొన్న సంఘము ఒకసభ చేయుచున్నామని అచ్చుకొట్టి కరపత్రాలు పంచినాడు అందులో ఎక్కడసభజరిగేది తెలుపలేదు తమకు కావలసినవారికిమాత్రము స్థలమున్నవాని యిచ్చి యున్నారు, అసలును కొత్త బోయిగూడాఅని తెలిసింది ఆసభలో యేమిజరుగుతుందో చూతామని నేనున్నా తెలుసుకుంటూ వెళ్ళినాను వెళ్ళగానే "బహిరంగలేఖ" అను కరపత్రము అచ్చుఅయినది ఒకటి నాకిచ్చినారు అందు యిటీవల జనపరిగణన విషయములో కొందరు జిల్లాలలో ప్రచారంచేయుటకు బీ యస్ వెంకటరావుగారి చేపంపబడియుండిరట అదిసయాన్ని పురస్కరించుకొని బహిరంగలేఖలో ఈక్రిందిసవాళ్లు వేసినారు

(౧) ఆయ్యామీసంఘములో ద్రవ్యమునిలువలేదు ఎప్పుడూనష్టముతోనే అవస్థపడుతూఉన్నదని నిన్నమొన్నటివరకుచెప్పుతూ ప్రకటించుతూ వచ్చినారు సరేనా?

(౨) మరియీప్రచారానికి ౫౦మందిని పంపినారు వారుజిల్లాలలో గ్రామాలలో భాగారిరిగినారు వారిఖర్చులు బండి,రొద్దు,మోటారు, రైలు,తిండి,ఫలహారముల్లైనన్ని ౫౦మందికెంతో అయివుంటుందికదా యీఖర్చు యెక్కడినుండి వచ్చింది.

(౩) యీఖర్చునుభరించేదెవ్వడాతడెవరో దీని అనుమానమువలని శుభనామము బయటపడకేస్తారా? అగుప్తప్రదాతమహానుభావుడు దయాధర్మముతో ఎంతమొత్తము ఈఘనకార్యానికి అనుగ్రహించినారు

(౪) మరిప్రచారంచేసిన నాయకశిఖులు మనమతంమునుమరిమని జనులచే ఇనాభాలో వ్రాయించినారో ప్రకాశమానం చేయగలరా'

ఇత్యాదిప్రశ్న లందుండెను

అట్టిబహిరంగలేఖపై ౫మంది పేరులుండెను సభప్రారంభమయ్యెను, బహిరంగలేఖలోనివారి వలో ఇటులేచిరండోయి అని ఒకపెద్దమనిషి సుద్దారచేసి ఛాంకారము చేసినాడు ఇదేమో రెండవవారో పాసంగ్రామం నాందిగా ఉండెనదరా యిట్టిపిడుకలరామాయణానికి వస్తినేఆని నే సునాగుండుమాలను సవరించుకొని మెల్లగాలేచి వెనకిపట్టుపట్టినాను అంతలోఆయనపేరేమో ఒకసల్లనిమనిషి గామాల్పాటవలె ఉండెను ఇంకోఒక్కమనిషిని అంగీపట్టిదినిగేలట్లు గుంజెను ఇంకామగ్గురుమనుష్యులువచ్చి ఆతన్ని యీ చెంపఆచెంపవాయించిరి పాపం ఆదెబ్బలుతిన్న పెద్దమనిషి యేసుక్రీస్తువలెనే ఒకచెంపమీద కొట్టితే రెండోచెంపచూపించినాడేకాని తనకు ఒకతిట్టుఅయినా తిట్టకపోయెను బ్రదుకుజీవుడా అనిసేను ఒక్కపరుగున బయటపడినాను నేను వీరికివాన్ని అనుకొనేను- ఆత్మానందశతం నేను దారైరికి-పెండ్లాలను అడమానంగా పెట్టిఅయినా నీఋత్మకుత్తునే చేతులోపోయిఅని మనుమహర్షి అన్నాడు అవల్లటిఆయనపేరేమో అసభలోఉండి తెలిసినవారుచెప్పండి ఉరి-ఒక అదిహిందువు

విద్యాశాఖ నాజింగారికి కృతజ్ఞత

నా ఉరుదుతెలుగు నిఘంటువును ఇప్పటి విద్యాశాఖనాజింగారికి జూపగా వారు సర్కారు అనుగ్రహించి స్కూళ్లఉపయోగార్థమై నా లుగువందలకాపీలు కొనియున్నారు అది నాకు తెలుగుఉరుదు నిఘంటువు వ్రాయుటకు అత్యంత ప్రోత్సాహము కలుగజేయుటచేత మహోపకారమైనది దీనివలన నాజిముగారికి దేశభాషలయందుగల ఆదరభావము విశదమగుచున్నది వారికి గాఢమైన కృతజ్ఞతాభివందనము అంతమాలమున తెలుపుకొనుచున్నాను

ఇట్లు
అయి కొండలరావు

౧౫ ఖుర్దాదు ౧౩౫౦ ఫ

హైదరాబాదు సంస్థాన వ్యాపారము

యుద్ధమువలన హైదరాబాదు సంస్థానములో వ్యాపారపరిస్థితులలో మార్పుకలిగినది ఎట్లనగా

౧౩౪౯ ఫసలీలో,

ఎగుమతులు ౧౪ కోట్ల ౬౦ లక్షలు

౧౩౪౮ ఫసలీలో

ఎగుమతులు ౧౩ కోట్ల ౬౦ లక్షలు

దిగుమతులలో ౨౫ లక్షలు తక్కువయ్యెను

౧౩౪౯ ఫసలీలో వర్షముసగటుపై ౪౦ అంగుళాలుపడినది ఇంతవర్షము ఈ ౨౦ ఏండ్లలో పడలేదు కాని పంటలుమాత్రము తగ్గిపోయెను చెరుకు నూటికి ౩౬ పాళ్ళు, వరి ౧౭ పాళ్ళు, ఆముదాలు ౨౬ పాళ్ళుతగ్గెను వేరుసెనగ నూటికి ౩౧ పాళ్ళు ఎక్కువయ్యెను

షాబాదురాళ్ళకు మంచిగిరాకీకలిగెను అద్దము పనులుబాగావృద్ధికివచ్చెను క్రొత్తగా ౧౪ పరిశ్రమలు స్థాపితమయ్యెను

ఆర్యసమాజ కార్యదర్శిపై అభియోగము

మాదన్నపేట ఆర్యసమాజ కార్యదర్శి గారగు నాగభూషణముగారిని హైదరాబాదు ప్రభుత్వము వారు హైదరాబాదు రక్షణ నియమావళిలోని ౩౮ సూత్రము ననుసరించి అరెస్టు చేసియుండిరి వారి విచారణ నగర న్యాయాధిపతి గులాంపంజతన్ గారియెదుట గత సోమవారమునాడు ప్రారంభమయ్యెను మరల ౨౯ ఏప్రిల్ నాటికి వాయిదావేయబడెను

వి. రామచంద్రరావుగారు

వీరికి హైదరాబాదు రక్షణశాసనముక్రింద ౨ సంవత్సరముల శిక్ష విధించియుండిరి వీరుఅలీపై హైకోర్టులో అపీలుచేసియుండిరి వీరికేసువిచారణ ౧౯ మే ౧౯౪౧ నాడు విచారణకువచ్చును

హోలీఅల్లరులు

సికింద్రాబాదులో హోలీపండుగనాడు కొన్నిఅల్లరులుజరిగియుండెను అసందర్భములో కొందరిపై అభియోగము సికింద్రాబాదుకోర్టులో నడుచుచుండెను స్మిత్ మేజిస్ట్రేటుగారు గతవారం విచారణముగించి దీర్పుచెప్పిరి ౧౯ మందికితలా ౨౦ రూ అపరాధము ౨ మందిబాలురకు తలా ౧౦ రూ అపరాధము విధించిరి

హైదరాబాదుసాహ్యముల ఘనత

యుద్ధసహాయార్థము హైదరాబాదుప్రభుత్వముతో తయారైన విమానదళముపేరు హైదరాబాదుసాహ్యదళ అదింతవరకే ఎన్నియోగ్యులు విమానాలను పడగొట్టినది ఇంగ్లాండులో దానిసంబంధమైన కమాండరుగారు ఒకసభచేసి ఇట్లుతెలిపిరి, "నేనునిజాముగారిసేనలో పనిచేసినాను శ్రీవారిసంస్థానము ఉత్తమసంస్థానము" ఇంతవరకు నూరుకంటె ఎక్కువశత్రువిమానాలను ఈసాహ్యదళము నాశముచేసినది

ఆర్యసమాజ కార్యదర్శికి బెదరింపు

హైదరాబాదు (దక్కన్), ఖుర్దాదు ౧౫ కాచిగూడవడలో జమాదారుమారి, కొత్తజమాదారువచ్చి, ఆర్యసమాజకార్యదర్శిని బెదరించినట్లు, ఆర్యసమాజ కార్యదర్శి కోత్వాలుగారికి మురాసిలావ్రాసినట్లుగా తెలిసినది

గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర వైశాఖశు॥ ౧౨

గురువారము

పాత పాట

కొన్ని వస్తువులకు ఒకే కూత వచ్చును. అంతకుమించిన క్రొత్తధ్వనులు వాటికిరావు. ఒకే పాట పాడే పక్షివర్గంలో మన ఇండియామంత్రిగారైన అమెరీగారుచేరుతారు. భారతీయులకు గులామీ వాసన పోలేదు. ఏ ఇంగ్లీషువారైనా సరే ఏదైనా తియ్యని మాట చెప్పితే వారిని పొగడుతారు. వారి మాటలకెంతో ప్రాధాన్యత నిస్తారు. కాని మొన్న పార్లమెంటులో జరిగిన ఇండియా చర్చలో ఒక సభ్యుడన్నట్లుగా మాటలతో ఏమైనా సాధ్యమౌతుందా మరి?

పూర్వము జట్లండు ఎట్లు చెడ్డవాడు ఇప్పటి అమెరీ ఏమి మంచివాడు? అతని మాటలవల్ల మనకు నష్టమైన దేమిటి? ఇతని మాటలవల్ల మన కూడివడిన దేమిటి? జట్లండు ఒక లార్డుజాతివారు. అమెరీ ఒక మిస్టరుజాతివారు. లార్డుజట్లండు ఆంగ్లస్థానములో జననమొందిరి. మిస్టరు అమెరీ ఇండియాలో జననమొందిరి. అందుచేత మన అమెరీ ఒకవిధంగా మన హిందూస్థానీయుడని కాదా అని ఆయన ఇండియామంత్రి (అనగా సెక్రటరీఆఫ్‌స్టేట్) అయిననాడు చాలాపత్రికలలో వ్యాఖ్యానాలుచేసి ఆనందించిరి. కాని ఇప్పుడో?

ఆంగ్లస్థానములో ఎవరైననుసరే వారు లిబరల్ కాని, కన్‌జర్వేటివ్ కాని, తుదకు లేబర్ (కార్మికవర్గమువారు) కానీ మన కేమిస్తీ యియ్యరు అనునది గట్టిగా నమ్మవలెను. ఇచ్చుట అనుమాట ప్రపంచ రాజనీతిలో లేని యంశము. ప్రపంచములో ఎవరైననుసరే జయించిన దేశాలను మనస్ఫూర్తిగా ప్రేమతత్వముతో ఓడిపోయినవారి కప్పగించిపోయినట్లు విన్నామా?

హిందూస్థానములో కాంగ్రెసు మంత్రివర్గాలు ౧౧సూబాలలోని ఏడు సూబాలలో రాజీనామా పెట్టెను. శాసన సభ్యులు మంత్రులు జెయిళ్లలోపడియున్నారు. ఈ యేడుసూబాల గవర్నర్లు స్వేచ్ఛాపాలనముచేయుచున్నారు. ఇంకా ఒకసంవత్సరంపాటు మీరల్లే స్వతంత్రించి పరిపాలించండి అని గవర్నరుకు పార్లమెంటువారు మొన్నటిదినం సెలవుపెట్టినారు. వరే బాగానేఉన్నది. ఇంతటితో వ్యవహారం ఆగలేదు. అమెరీమంత్రిగారు కాంగ్రెసును ఎత్తిపొడిచినారు. తన వాక్చాతుర్యముతో ఎగతాళిచేసినారు. "మేము గతసంవత్సరం ఆగస్టునాడు చెప్పిన మాటనే మళ్లీ చెప్పుతున్నాము" అని అన్నారు. ఆ యాగస్టుపోయి మరొక ఆగస్టురానున్నది. ఈ యెనిమిదినెలలలో ప్రపంచము తారుమారైపోయింది. యుద్ధము మనభారతదేశంసమీపానికివస్తూ ఉన్నది. "ఇకనైనా భారతీయులనుతృప్తిపరచండి. వారుకృతజ్ఞపడితే భారతదేశములో మనకు ౫౦లక్షల సైన్యమైనా దొరుకుతుంది" అనికొందరు పార్లమెంటుసభ్యులంటే దానికిజవాబుగా అమెరీగారిట్లన్నారు.

"ఇండియాలో ౫౦లక్షలమందిదొరికే దొకగొప్పకాదు కాని అదిచాలదు. ఎందుకంటే ఈకొన్ని వారాలనుండి మనము చూచుచున్నాముకదా యూరపులో కల్లామంచిసిపాయీలుఅని పేరుపొందిన మన ౧౦ లక్షలసైన్యమును జర్మనువారు తమఘోరమైన యంత్రాలతో గాలికెగరగొట్టి తుంటలువడ నరికివేసినారు. మనము ఆత్మవంచనలోకన్నా కానక కాలహరణముచేసి ఇప్పుడుతొందరపడుతున్నాము"

ఆత్మవంచనము (Self delusion) ఇండియావిషయంలో ఇకను ఇంగ్లీషువారుచేసుకొనుచున్నారు. ఇండియాలో ఐకమత్యము లేనిమాటనిజమే. కానిదానినికుదిరించుటకు ఇంగ్లీషువారికి శక్తిలేకపోయెనా? పాకిస్థానమును అమెరీ గారు ఒకేమాటతో ఖండితంగా ఖండించలేకపోయిరా? ఆవిధముగాచేయక దానిలో ఇబ్బందులుచాలా ఉన్నవి సుమా అని జన్నాగారికి చెప్పుటలో ఏమిఅర్థము? కాంగ్రెసువారు అతివాదులు ముస్లిములుభీష్మించుకొని కూర్చున్నారు. ఇక మితవాదులైన సప్రూ, శాస్త్రి, సెటల్‌వాడు, సర్కార్ మున్నగు మహామహులు, ఉత్తమోత్తమబిరుదాంకితులు, సభ్యమైనబుద్ధిగలవారని ప్రతీతికలిగియున్నవారు కొన్నిదినాలక్రిందట సప్రూ అధ్యక్షములో బొంబాయిలోసభచేసి యేవో చప్పచప్పని తీర్మానాలుచేసి బ్రిటిషుప్రభుత్వానికి అందచేసిరికదా! వాటిగతిఏమయ్యెను "మితవాదులగు మీకుపలుకుబడిలేదుకదా ముస్లింలీగు హిందుమహాసభ వారిని కలగలుపుచేసుకోండి. అప్పుడు మీతో మాట్లాడుతాము" అనే అర్థంగా అమెరీగారు సెలవిచ్చిరి. అనగా కాంగ్రెసును భిన్నించి దానికి పోటీగా ఈవర్గాల నిలబెట్ట జూచుచున్నారు. అయితే ఇది కానిపని. ఈ మితవాదులు జిన్నాపాకిస్థానును మొదలొప్పుకోనవలెను. తర్వాత హిందూమహాసభవారి పాకిస్థాన్ ఖండనాన్ని ఒప్పుకోవలెను. ఈ రెండును కూడుటెట్లు? ఎట్లో ఏగారడీమూలముననో లీగున్ను మహాసభయున్ను మితవాదుల యాజమాన్యములో సమాధానపడితే వీరిని అడిగేవారెవరు? కాంగ్రెసునకుండే పలుకుబడి వీరికెన్నటికినిరాదు! త్యాగం చేస్తేనే అమృతత్వంలభిస్తుందిఅని ఉపనిషత్తులుబోధించినట్లుగా ప్రజలసౌఖ్యంకొరకు తమసర్వస్వమును త్యాగముచేసిన కాంగ్రెసునువదలి బిరుదులుపొంది సర్వసౌఖ్యాలలో ఓలలాడి, మెత్తలపై వీతము వేసి శ్రీరంగనీతులు బోధించే వారిని ప్రజలెన్నటికిని ఆదరించరు.

అమెరీగారును బ్రిటిషుప్రభుత్వమువారును మహాదవకాశాలను పోగొట్టుకొంటున్నారు. అందుకే మాకు అపారమైన విచారంకలుగుతు ది.

నైజాం సంస్థానమునకు దత్తమండలములు

భారతదేశమునకు అధినివేశ పరిపాలనరాగానే యివ్వబడును

నవాబ్ బహద్దర్‌యార్జంగు గారి ఉపన్యాసము

(ప్రత్యేకవిలేఖరి)

బళ్ళారి మ్యునిసిపలుసంఘ అధ్యక్షులు డి. ఎ. రవూఫ్ గారి అధ్యక్షతను ౨౭వ తేదీ రాత్రి సాంబమూర్తిమైదానములో జరిగిన బహిరంగ సభలో అఖిలభారత సంస్థానముల ముస్లింలీగ అధ్యక్షులగు నవాబ్ బహద్దర్‌యార్జంగు బహద్దర్ గారు తమకు సన్మానపత్రము యివ్వబడిన సందర్భమున సమాధానమొసంగుచు ప్రసంగవశమున దత్తమండలములు (రాయలసీమ) అసలు మైసూరుసంస్థానమునకు చెందినవనియు వారినుండి నైజాంకు వచ్చినవనియు ఆపై తమ రాజ్యరక్షణకుగాను బ్రిటిష్ వారిచ్చిన సైన్యమునకు బదులుగ దత్తమండలములను ఒకషరతుపై బ్రిటిష్‌వారికి దత్తమొసంగిరనియు భారతదేశమునకు అధినివేశస్వత్వమొసంగబడినతో సంస్థానములకు కూడ బాధ్యతాయుతప్రభుత్వము వచ్చినచోను అనుటలు పోవునవియు అప్పుడు ఈమండలములు సహజముగ నైజాంకు సంక్రమింపగలవనియు నుడివిరి.

తమపరి ఖాక్సారుద్యమము గూర్చి ముచ్చటించుచు ఏ ఉద్యమము ముస్లింలీగుకు చెందినదైనను గొప్ప ప్రజాసేవచేయుచున్నదనియు ఎట్టైనను త్వరలోను లీగుఉద్యమము ఖాక్సారుద్యమము సమ్మేళనమొందగలమని తలంచుచున్నామనిరి.

యిక పాకిస్థాన ప్రణాళికగూర్చి చెప్పుచూ ఆది మద్రాసు ముస్లింలీగు సమావేశములో అధికారముద్రను పొందినదని యు భారతదేశము ఖండఖండములుగ చేసి భారతజాతిని విభాజ్యమొనర్చవని గాంధీగారుచెప్పుచున్నారు గాని అశోకవిక్రమార్క మహారాజులకాలమునుండి నేటివరకు భారతదేశము ఏకఖండముగ ఏకజాతిగ లేదనియు యిస్లాంమతము అనుసరించు జాతీయత మతమును పునాదిపై ఆధారపడియున్నది గాని రంగు, భాషపై ఆధారపడలేదనియు చెప్పిరి. శ్రీయుత్ రాజగోపాలాచారిగారు పాకిస్థాన ప్రణాళిక గోమాతను రెండుఖండములుగ చేయుటని చెప్పుటట్లు కృదరు సామ్యము నిరసించిరి. బ్రిటిషు చక్రవర్తుల ముస్లిం ప్రభుత్వ హిందూ గొర్రెల్లను ఒకపాత్రలోనిలిపిన త్రాగించుచున్నను భారతదేశము ఏకజాతియని చెప్పుటకు వీలులేదనిరి. యింకను ముస్లిములు స్వాతంత్ర్యప్రియులు కారనువిషయమునకు సమాధానమిస్తూ బ్రిటిష్‌వారికిపూర్వం వెయ్యిసంవత్సరములు ముస్లింలు రాజ్యముచేసిరనియు ఎందరో నిసలుగ నున్నప్పుడు ముస్లింలు స్వాతంత్ర్యప్రియులనియు ముస్లిములు తమ ముక్తికొరకయి ఐకమత్యముతో పనిచేయవలెనని ప్రబోధించిరి.

సమాశ్వాసక సభలు

హజ్రత్‌బేగంగారి మృతికై రాష్ట్రమంతటను సభలు

హైదరాబాదు (దక్కన్), ఏప్రిలు ౨౮

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి మాతగారగు హజ్రత్ బాదీబేగం సాహెబాగారి మరణవార్తవిని శ్రీవారి ప్రియమైన ప్రజలు రాష్ట్రమంతటను జిల్లాలలోను, తాలూకాలలోను వివిధమతాలవారు తెగలవారు సంస్థలవారు అందరును సానుభూతి సభలనుచేసి తీర్మానాల చేసి ప్రార్థనలు కావించి శ్రీవారికి విజ్ఞప్తులంపుకొనినారు.

హైదరాబాదునగరములో సఫాయివారు రెడ్డిహాస్టలువారు ఆంధ్రయువతీమండలివారు, ముస్లిమీనుకాఫుసభ ఇత్తెహాదుల్ ముస్లిమీనువారు ఇదివరకే సభలుచేసిరి. జైనసంఘమువారును ఇందర్‌మల్ లూనియాగారి అధ్యక్షతలో గతవారం సానుభూతిసభచేసిరి. హిందూప్రముఖులలో రామాచారిగారు కాశీనాథరావువైద్యగారు వందేమాతరం నరసింగరావుగారు మున్నగువారు శ్రీవారి దేవిడీకివెళ్ళిపూలహారములను మృతురాలైనదక్కన్ మాతగారి సమాధిపై పెట్టుటకై సమర్పించుకొనివచ్చిరి. హైదరాబాదు ఆదిహిందుసంఘమువారు పి. ఆర్. వెంకటస్వామిగారిఅధ్యక్షతలో సానుభూతిసభచేసి ౨౫లక్షల ఆదిహిందువులపక్షాన తమసంతాపమును వెలిబుచ్చుచు సానుభూతి తీర్మానముచేసి పంపుకొనిరి.

హజరత్ బాదీ బేగంగారిమరణమునకై తమ విచారమును తెలుపుటకు సికింద్రాబాదు హైదరాబాదునగరాలలోని సాయిలపక్షాన రాజాధర్మకరణ్ బహద్దరుగారిఅధ్యక్షతలో మొన్న శుక్రవారము వారు సభచేసిరి. అందు ప్రసిద్ధనాయకులు పలువురు తమసంతాపమును వెలిబుచ్చుచు ఉపన్యాసాలిచ్చిరి. అందు ముఖ్యులెవరనగా శ్రీయుత మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దరుగారు, రాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారు దివాన్‌బహద్దరు శేషగిరిరావుగారు దివాన్‌బహద్దరు అరావముదయ్యంగారు మున్నగువారు.

సికింద్రాబాదులోబాయిస్కౌటువారును సానుభూతిసభలు చేసిరి.

ప్రభువరేణ్యునిమాతమరణము శోకసభలు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి మాతగారిమరణమునకు సికింద్రాబాదులో విశ్వబ్రాహ్మణ సేవాసంఘమువారు ౨౦ ఏప్రిల్‌నాడు రెజిమెంటల్‌బజారులో ఎస్. వెల్లయ్య పెన్షనుదారు సబ్ ఇంజనీయరుగారి అధ్యక్షతలో శోకసభచేసి తమసంతాపమును వెలిబుచ్చుచు తీర్మానంచేసి పంపుకొన్నారు.

హైదరాబాదు సంస్థాన ప్రజామండలివారు ఆంబాదాసరావుగారిఅధ్యక్షతలో ౨౫ ఏప్రిలునాడు శ్రీహజరత్ బేగంగారిమరణమునకై తమసంతాపమును వెల్లడించినారు.

హిందూప్రజామండలిసభ

హైదరాబాదు (దక్కన్) ఏప్రిలు ౨౮

ప్రజామండలి కార్యవర్గసభవారు రామచంద్రబాలాజీ మొకాశదారు కత్తులవానికిని కొచ్చిను మహారాజాగారి మరణానికిని తమసంతాపాన్ని వెలిబుచ్చినారు.

వీ రామచంద్రరావుగారు ప్రజామండలికార్యదర్శిగానుండిరి. వారియొక్కయుపన్యాసము తీవ్రముగాఉండినందున వారు జైలుశిక్ష అనుభవించుచున్నారు. అయితే జైలులోవారికి చాలాకష్టముగనున్నగట ఈఘోరమైనరోజులలో వారిని ఒకరేకుల కొట్టిడీలో వేసినారట. ఆకాశ ఈకాశ రెండునుచేరి భరింపరానిదై వారిఆరోగ్యాన్ని నాశనంచేసినవి. అతడు రాజకీయఖైదీ. అతనికితగినట్టి సౌకర్యాలు ప్రభుత్వంవారు కలిగించవలెనని మండలితీర్మానించింది.

ఢాకాలోను బెంగాలులోని ఇతరప్రదేశాలలోని హిందువులయిండ్లు౨టుపెట్టి ఎ లూటీ బలవంతము గామతము మార్చుట ఇవన్ని యుచేసినవిని యీఘోరాన్ని ఆపలేనట్టి బెంగాలు మంత్రివర్గము తనవిధులను నెరవేర్చలేనిదైపోయినది. అట్టిపనికిరాని మంత్రివర్గాన్ని రద్దుచేసి గవర్నరుగారు తమచేతిలోనికి పరిపాలనను తీసుకొనవలెనని త్రిపురామహారాజాకరుణతో పారిపోవచ్చిన హిందూ అనాథులరక్షించినందులకు వారియెడ కృతజ్ఞత చూపుచున్నామని ప్రజామండలివారు తీర్మానించినారు.

హైదరాబాదు ప్రభుత్వానికి డిగాల్ కృతజ్ఞత

హైదరాబాదు ప్రభు [illegible] క్రాసుకు ౧౫౦౦ రూ॥ [illegible] వ్రాసి చినీకు ౧౫ [illegible] యొ॥ము దా ముచేసి యుండిరి. దాన్ని పురస్కరించి అతను హైదరాబాదు ప్రధానామాత్యులకిట్లు వ్రాసినారు "మీ ఉదారతకు నేను కృతజ్ఞుడను. మీసహాయము నేనుపపందుచేయుచున్నాను. మ. ఘ. వ. నిజాంగారిరాజ్యములో మీవర్గము ఆర్థికముగా అపాయములోనున్న నాగరికతను కాపాడుటకై సాయపడుటను నేనెరుగుదును. నా అత్యధికాభినందనాలను స్వీకరించండి"

విడుదల వెంటనే అరెస్టు

సేనాపతిబాపట్ గారి శిక్షాసమయకాలము పూర్తియైనందున వారిని ఏప్రిలు ౨౮వ తేదిన వదలిరి. కాని మరలవారిని వెంటనే భారతదేశ రక్షణ నియమాలప్రకారం నేరంచేసిరను సాకుతో అరెస్టుచేసినారని "ఫ్రీప్రెస్సుజర్నల్" పత్రికలో ప్రకటించబడినది.

హైదరాబాదు ఆంధ్రవిద్యార్థిమహాసభ

గతసంవత్సరము ఏప్రిల్ నెలలో మల్కాపురములో ఏడవ ఆంధ్రమహాసభజరిగినపుడు హైదరాబాదు ఆంధ్రవిద్యార్థిమహాసభ స్థాపింపబడెను. మొదటిసంవత్సరములో నె కొన్ని జిల్లాలలోను తాలూకాలలోను సంఘములుస్థాపించి సభలు మొదలగునవి ఏర్పాటుచేయుచూ రాత్రిపాఠశాలలు మొదలగు నిర్మాణకార్యక్రమమును నిర్వహించుచూ అఖిలహైదరాబాదు ఆంధ్రవిద్యార్థుల ఏకైకసంస్థయను నామమును సార్థకముచేసుకొనగలిగినదని చెప్పుచో యతిశయోక్తి కాదు.

గతసంవత్సరము మహాసభజరుపుటకు ఏవోకారణములవల్ల ప్రభుత్వమువారు అనుజ్ఞ నివ్వకపోవడము అందరికి తెలిసినవిషయమే. దానితరువాయి తరవిద్యార్థిసంస్థలకు మహాసభజరుపుటకు అనుజ్ఞ [illegible] ంగుటయును (మహబూబునగరములో, మెదక్ [illegible] ప్రతి వారు ౩ కసాలెము సంపాదికములో నెలవిచ్చినట్లు) విద్యార్థిసంస్థలపట్ల ప్రభుత్వవైఖరిమారినదని గ్రహించుచూ ఈసంవత్సరము మా సంస్థచాలబాధ్యతతోను, శాంతియుతముగను కార్యమునిర్వహించినందులకును, మహాసభజరుపుటకు ప్రభుత్వమువారు అనుమతినొసంగెదరని దృఢనమ్మకముతో నల్లగొండజిల్లా హుజూరునగరు తాలూకాలోచేరిన చిల్కూరులో జరుగు ఎనిమిదవ ఆంధ్రమహాసభతోపాటు మే ౨౨, ౨౩ ౨౪ తేదీలలో ఆంధ్రవిద్యార్థి మహాసభను కూడజరుపదలపెట్టి ఆహ్వానసంఘము ఏర్పాటు చేయబడినది.

మహాసభకు విఖ్యాత జాతీయనాయకులగు శ్రీయుత బూర్గుల రామకిషన్ రావు బి. ఎ. యల్ యల్. బి. గారు అధ్యక్షతవహించెదరు. అనుమతికై ప్రభుత్వమువారికి, నిర్ణీత ఫారము పైదరఖాస్తు అహ్వానసంఘమువారు పంపుచున్నారు.

ఆంధ్రవిద్యార్థులందరును పైతేదీలలో చిల్కూరునకువిచ్చేసి మహాసభను జయప్రదమొనర్చవలెనని ప్రార్థించుచున్నాము.

వెంకటరెడ్డి కార్యదర్శి

తరిపన్నులకై తగ్గింపు విచారణ

హైదరాబాదు (దక్కన్) ఏప్రిలు ౨౭

హైదరాబాదు ప్రభుత్వమువారు తరిపన్నుల తగ్గింపువిచారణలుచేయుచున్నారు. కొన్నిపత్రికలలో వార్తలువెలువడినవి. సర్ టాస్కర్‌గారు, కాఫర్‌గారును, నవాబు అలీనవాజ్ జంగు బహద్దరుగారును అబ్దుల్ బాసిత్ ఖానుగారు భువనగిరిగారును ఒకవిచారణసంఘముగా ప్రభుత్వమువారిచే ఏర్పాటుచేయబడినారట. ఈసమితివారొక ప్రశ్నమాలికను ముద్రించిజవాబులకై కొందరుప్రముఖులనుపిలిచి వారివాఙ్మూలములు తీసుకొనుచున్నారట. ఇంతవరకు గోపాలన్ ఇంజనీయరు అలీపుద్దీన్ పాలు ఇంజనీయర్లు డాక్టరు కృష్ణయ్యం నరసింగరావు మున్నగువారి సాక్ష్యములు తీసుకొన్నారట. కొండా వెంకటరంగారెడ్డిగారు [illegible] ప్రతినిధుల సాక్ష్యాలు తీసుకొంటారట.

లోబోగారు

[illegible]

డు వెళ్ళిపోయిరి

స్త్రీలపై పోకిరితనము చేసినవారికి పోలీసు ఊరేగింపు

పంజాబు రాష్ట్రమందలి లాహోరులో లారెన్సుగార్డనులను పోటుపోవు స్త్రీలను నీచమైన మాటలని మనస్సుకు కష్టంకలిగించిన అవినీతులను గూర్చి అక్కడిపత్రికలలో అధికంగా ఆక్షేపణలువచ్చుటవల్లను కొందరిపోలీసులుఒక తోటలోటదగ్గర సాయంకాలము ౬గం అనుండి౧౦గం॥ల వరకు కాపలాయుండి ౧౦మందియువకులను పట్టుచేసి పోలీసుస్టేషనుకు ఊరేగింపుగా తీసికొనిపోయి ఆక్కడయువకమీద అట్లుచేసిన కష్టంగా శిక్షించబడగలరను హెచ్చరికతో వదలిపెట్టబడిరి. పోలీసులు వారలనట్లు తీసికొనిపోవుచుండగా వారలవెంట స్త్రీపురుషులు "కంటకితనము నశించుగాక" యను కేకలువేయుచు పోయిరి.

నిజామాయుర్వేద దవాఖానా

హైదరాబాదునగరంలోవుండే వైద్యాలయం వారు తమసాంతపరీక్షలు చేస్తారు పరీక్షాకాలం లో ప్రిన్సిపాల్ అనే పదవిలోవుండే రాధా కిషన్ అనేవారు తమ చిత్తంవచ్చినట్లువర్తించి అను గ్రహంవున్న వాళ్ళ సేమనరు వారితప్పులనున్నిం చుతారు సరిపడనివారిని తప్పులోఒప్పులో నిమ కి ంచకుండా కష్టపెట్టుతారు నాకట్టి అవిమర్శనీ యమైనఅన్యాయంచేసినారు పరీక్షలో అందరు ను కొంతదూరాన తమపుస్తకాలు పడవేసి వ్రా స్తున్నారు, నేనున్నూ అంతే అంతమాత్రానికి నన్ను పరీక్షగదినుండి పత్రములాగుకొని బయట కంపినారు ఇతరులనేమిన్నీ అనలేదు ఇంకా వా రుచేసిన యితరపక్షపాత చర్యలు చాలావున్నవి అవన్నింటినివ్రాసి నేను ఆయుర్వేద సర్కారీ బోర్డు అధ్యక్షులకు తెలుపుకొన్నాను బోర్డువా రు కమీటీద్వారా విచారించుకొని నాకు న్యా యం ప్రసాదింతురుగాక-

ఇట్లు

యమ్ జీ. కృష్ణయ్య

—

రైల్వేబస్సు ప్రయాణము.

—

నేను మొన్న ౧౧-౩-౫౦ఫసలీ బోధనమునుంచి బస్సు ద్వారా నిజాంసాగరుచేరితిని ఆబండిలోనున్న కండక్టరు (Bell Punch) ఘంటనెంబరు ౫౩౪ వుండెను అతను ఆయిదారుగురు ప్రయాణీకులకు టిక్కెటులు యివ్వకుండగనే నిజాం సాగరుకు తీసుకవచ్చెను నాకుదెగులూరు లైనుకు పోవల సియుండెను ఆలైనుబండిలోప్రయాణీకులను కు ప్పదిఎనమండుగురముమూర్చుంటిమి ఆదేకండక్టరు గానువచ్చిరి బస్సునెం,౧౩౧యుండెను ఆబండి లో గొంగడివాండ్లుఅందరు నిండిపోయిరి బస్సు పోవుటకునిర్ణయము గానుంచెను అప్పుడుకామారెడ్డి సర్కిల పోలీసుఅధికారిగారుచెంచేపేరి మరియు నిజాంసాగరుపోలీసు 'అమీను' గానువచ్చిరి వా రివుభయులు రెండుసీట్లుఆక్రమించుకొనిరి గొం గడివాండ్లనుక్రిందికిదింపిరి మరియునతడుబండలో ఎనిమందికంటె యెక్కువగాను ఉండకూడదని ఆజ్ఞను కారణము బస్ యొక్క నెంబరుకే యుండెను నేను అచ్చటలేనగా నిజాంసాగరులో హోటల్లు లేక్ర చేసవికాలము యెండఅతితీవ్రము గానుండె

దిగ్బంధనం

—

హైదరాబాదు (దక్కను), విప్రులు చిం విరల్ దేవీదాసు దేశపాండే అనువారును రతీ లాల్ జరీవాలా అనువారును ఔరంగాబాదు వా సులగువారిని ప్రభుత్వమువారునగరంవిడిచిపోవు డునట్లును సామ్యవాదసిద్ధాంతులనుగురించి వ్రా యకుండునట్లును ప్రతిదినంపోలీసువారివద్ద హాజ రీయిచ్చునట్లును ఆజ్ఞాపించినారట

—

౨ ప్రయాణీకులుగ౧గురు బండిలోనుండిదిగి, పడినకష్టాలు భగవంతునికే తెలుసు ఇతర లైనులో బస్సులలో౫౦మందిమట్టుకు కూర్చుండబెట్టుదురు కాని ఈకండక్టరుకు ఆర్ టి డి వారి శాసనము ఎటులకలదో తెలియదు కావున రైల్వేడిపార్టు మెంటువారు మాయందుదయ కలిగి కండక్టరు లు యిటులప్రవర్తించకుండ ఆజ్ఞనొసంగుట ఉత్తమ మని నామనవి-

ఇట్లు

వి లక్ష్మయ్య గుప్త

౧౩-౩-౫౦ఫ

పమాజములోని గోముఖ వ్యాఘ్రముల చెవులుపట్టి బయటికిలాగినది, సానిదాన్ని ఉంచుకుని—ఇల్లో ఇల్లాలు కుములు తుంటే—మైమరచిన శెట్టికి బుద్ధిచెప్పినది తన అత్తకు తాత్కాలిక వైధవ్యం కలిగించి శిరోముండనంచేయించింది

ఎవరు ?

అరవయ్యోపడిలో, అయిదవభార్యగా తొమ్మిదేండ్ల కూనను మెడగట్టుకొన్న కరణము తాతకు శాస్తి మహానందినుంచి మహోదధివరకు వ్యాపించిన ఆంధ్రసామ్రాజ్యాన్ని పంచిపెట్ట సిద్ధపడిన రాయలవారిని తప్పించినది బంగారు మామిడిపళ్లా? గరిటెవాతలా? సద్బ్రాహ్మణిని నిరూపించినది.

ఏమి ?

గడప గడపకూ
ఒక క్రొత్త సందేశమిస్తూ

సంఘమందలి వేరు పురుగులకు
కొరడా చురుకులు తాకిస్తూ

త్వరలోనే మీయూరుకు కూడా వస్తున్నాడు,

నవ్వతత్వార్ధధాముడు!

తెనాలి రాముడు!



'గృహలక్ష్మి' "ద్రౌపది" మొదలగు చిత్రరాజములను డైరెక్టుచేసిన,

శ్రీ ఎచ్. ఎం. రెడ్డిగారి

అద్వితీయమైన హాస్య చిత్రము రోహిణీవారి మేటిఫిలిం

తెనాలి రామకృష్ణ

1 ఏమే 1941 నుండి

ఇందర్ టాకీస్

ఇందూరు సంస్థానములో నిర్బంధ ప్రారంభవిద్య

ఇందూరు సంస్థానం మహారాజాగారు తమ సంస్థానంలో విద్య సార్వజనీనం అయ్యేటట్లుగా ఆజ్ఞాపించినారు. తమసంస్థానంలోని కేవూవర్ అనుజిల్లాలో అంతటను వెంటనే ప్రాథమిక నిర్బంధోచిత విద్యను ప్రవేశ పెట్టుటకై ఆజ్ఞాపించినారు వ్యవసాయము చేయువారి బాలబాలికలందరికిని పాఠ పుస్తకాలు సర్కారు వారే [illegible] ఇవ్వవలసినదని సెలవిచ్చినారు విద్యామంత్రిగారు ఈవిషయాలలో వెంటనే ఒక నివేదికను సిద్ధపరచి శ్రీవారి సన్నిధిలో ప్రవేశపెట్టుటకై ఆజ్ఞ అయినది.

పత్రికలసామగ్రిధర హెచ్చినదను ఆందోళన

మదరాసులో తెలుగువారపత్రికల సంపాదకులు ఏప్రిలు ౨౨వతేదీన "ప్రజామిత్ర" కార్యాలయములో సమావేశమై, పత్రికలను అచ్చుకొట్టించుటకు కావలసినసామగ్రులధరలు విపరీతముగ హెచ్చినందువల్లను, వర్తకులు తమ ఇష్టవచ్చినట్లు ధరలు [illegible] ఆ ధరలను నిరాకరించుటకు [illegible] పత్రికలవారలకు కలుగుచున్న కష్టములనుగురించి [illegible] ప్రభుత్వముధరలను వెంటనే కట్టుబాటులో యుంచవలెననియు, ఆ ప్రధునివారణ చేయకయుండునియెడల పత్రికలవారలకుగానే కాగితమును [illegible] యిచ్చుటకు ప్రభుత్వము యత్నించవలెననియు తీర్మానమొకటి ఆమోదించబడెను. పత్రికలకు కావలసినకాగితమును భారతదేశంలో తయారుచేయు [illegible] ప్రభుత్వమే [illegible] ఏవిధంగా [illegible] అవిధంగానే పత్రికలవారలకును [illegible] ప్రభుత్వము యత్నించవలెననియు, ఇంకను [illegible] కాగితము దేశములో తయారగుటకు [illegible] ప్రభుత్వము చేయించవలెనని [illegible] తీర్మానములో కోరబడినది ఈ రెండు తీర్మానములలో [illegible] ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శికి వివరించి ప్రభుత్వము ఈవిషయంలో [illegible] చేయునట్లు చెప్పుటకుగాను [illegible] పంపించుటకు కూడ సభవారు నిర్ణయించిరి.

దురాక్రమణ చేయు వారికి ఆస్ట్రేలియా హెచ్చరిక

అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారి ప్రకటన

ఇతర రాజ్యములను పాలింపదలచువారెవ్వరైనను [illegible] పసిఫిక్ సముద్రములోనికి ప్రవేశించుచో ఆస్ట్రేలియా, న్యూజీలెండు తమ స్వాతంత్ర్యముకై తుదివరకు పోరాడునని ఆస్ట్రేలియా న్యూజీలాండు [illegible] అమెరికా సంస్థానములోని ఆస్ట్రేలియా రాయబారి ఏప్రిలు [illegible] ప్రకటించెను. [illegible] జపానుకు హెచ్చరికగానున్నది ఈరెండు దేశముల ప్రాముఖ్యము అర్థబలమును [illegible] ప్రజాప్రతినిధి ప్రభుత్వవిధానమునకు పట్టుగొమ్మలగు ఈరెండు దేశములను రక్షించుట అమెరికాకుకూడ ముఖ్యమనియు అవసరమనుచో [illegible] అతను చెప్పెను.

గుమ్మడిదలవారి పాట.

సర్కారాంధ్రులు—
రాయలసీమ—
తెలంగాణా—
[illegible]—
అంతా ఒకటే—
ఆంధ్రులమంచును—
[illegible]—
[illegible]—
ఆంధ్రోద్యమ—
[illegible]—
ఆంధ్రుడవైతే!!—

బొంబాయిలో అల్లరులు

అహమ్మదాబాదునుంచి అల్లరులు బొంబాయి కి ప్రాకి వారంరోజులుదాటినవి ఏప్రిలు ౨౧వ తేదినుండిజరుగుచున్నవి ఏప్రిలు ౨౫వతేదిన అల్లరులు మరింతవిజృంభించగా నగరంలో నాలుగు చోట్ల పోలీసులు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను అల్లరులలో గాయపడినవారలును, పోలీసు కాల్పు లకే బాధితులునుకలిసి ౭౨ మందిఆసుపత్రిలో చేర్చబడిరి అల్లరులుజరిగినచోట్లలో దుకాణములుమూయబడెను, బందూకులతో ౫౦౦ మందిని పోలీసులుఅరెస్టుచేసిరి సాయంకాలము ౭ గం మొదలు తెల్లవారి ౫ గం ల వరకు ఎవరును వీధులలోతిరుగరాదని ఆజ్ఞచేయబడెను ఈఆజ్ఞవల్ల ఏప్రిలు ౨౬వతేదిన ౭ గంటలకు మూండుగుడులలో ప్రార్థనకైపోయిన ౨౦౦ మంది మహమ్మదీయులు బయటికిరాకుండ అందులోనేరాత్రియంతయుండవలసినవారైరి ౨౫వతేది రాత్రినుండి ౩౦౦ మంది ఈరాత్రిసంచారనిషేధాజ్ఞనుల్లంఘించినందుకై అరెస్టు చేయబడిరి. కత్తులు, కర్రలు మున్నగువాటిని పట్టుకొని పోవుచున్నందుకై అరెస్టుచేయబడినవారలతో కలిసి మొత్తము ఒకవేయిమందిగలరు.

ఒకచోట పోలీసువారలురాగా దుండగీండ్రు వారలపై రాళ్ళురువ్వుటచేసి ఒకపోలీసుఅధికారి గాయపడెను. అందుపైదుండగీండ్రు చెదరిపోయిరి. మరలపోలీసువారలువెళ్ళగా దుండగీండ్రు ఆదేయింటికి దగ్గరకువచ్చి తగులబెట్టినారు, కాని పోలీసులు ౫ గురిని అరెస్టుచేసిరి అందులో ఒకనివద్ద ఒకపిస్తోలు లభ్యమాయెను. ఒకయింటి మీదినుండి రాళ్ళుపడుచుండగా పోలీసులుదానిపై పోయిచూడగా ఒకసందినిండుగ రాళ్ళుండెను. పోలీసులు అక్కడివారిలో ౨౧ మందిని అరెస్టు చేసిరి

బొంబాయి గవర్నరుగారు దుండగీండ్రఅల్లరు అనుమానితులపై వారలపై ఇంక కఠినచర్యలు గైకొనబడునని హెచ్చరిక చేసినారు

విదేశ వార్తలు

చీనాజపానుయుద్ధము

చైనాలోని చెంకియాంగ, ఫూకియను రాష్ట్రములలోనింగ్ పో, ఎమాచో అను రేవులను పట్టుకొనినమీదట ఏప్రిల్ ౨౬వ తేదియుదయమున జపాను సేనలు చెంకియాంగు తీరమునందలి మరిరెండు పట్టణములను పట్టుకొనిరి, వీటివేర్లు సంగ్ మెను, చైకిదౌ ఇదినింగ్ పో కీశాన్యమున ౧౦౦ మైళ్లదూరములో హాంగ్ కొకు దక్షిణతీరమునన్న ముఖ్యరేవు,

పాంఘాయిలో దౌర్జన్యములు

ఏప్రిలు ౨౬వ తేదిన కొన్నిగంటలలోగా విష్ణవకారులు షాంఘాయి అంతర్జాతీయ ప్రదేశములో దూరముగానున్న ప్రదేశములయందు చీనాచంకింగు ప్రభుత్వమునకు అనుకూలమైన వ్యాయపత్రములయిండ్లపై బాంబులు వేసిరి, తరువాత కొంతసేపటికి లన్ హీ బ్యాంకులో బాంబులు వేయబడెను ఈ బ్యాంకు జపానువారిచే యేర్పడబడిన నాంకింగు ప్రభుత్వముచే షాంఘాయి మునిసిపల్ కౌన్సిలు స్థిరసభ్యుడుగా నియోజింపబడెనని తెలియుచున్నది ఈసందర్భమున అరెస్టులు జరుగలేదు

ఇరాకులో బ్రిటిషుసైన్య ప్రవేశము

బ్రిటిషు విదేశాంగమంత్రి అంథొనీ ఈడెను గారు ఏప్రిలు ౨౪వ తేదిన కామన్సుసభలో ఒకప్రశ్నకు జవాబిచ్చుచూ ఇరాకులోని జర్మనులు మాయగా చేరబడినట్లయిన "బ్రిటిషు క్షేమానికి ఇరాకుస్వాతంత్ర్యానికి ప్రమాదం కలుగగలదనే సంగతి తామెరుగుదుము చెప్పిరి

ఇరాకులో జర్మనుఏజెంట్లపట్ల విదేశాంగకార్యాలయమువారు అతిసున్నితమైన మర్యాదనాచరణగదా, వారివిషయమై తీవ్రమైన మాటలతో బయటికిపంపించెదరుగదా అని మాడిస్ జోన్సుగారు అడిగారు బ్రిటను కుచర్యతీసుకొనుటకు అధికారములులేకున్న చోట అటువంటి ప్రయోగమునకు అవకాశములేదని ఈడెనుగారు జవాబిచ్చిరి.

బ్రిటిషు సైన్యం ఇరాకులో దిగుటనుగురించి ఇరాకు ప్రభుత్వం ఈక్రింది ప్రకటనచేసినదని ఒకవార్త వచ్చినది,—

"ఇంగ్లాండు, ఇరాకుల సంధి ఏర్పాట్ల ప్రకారము కొన్ని సైన్యాలను ఇరాకుద్వారా పోనివ్వవలసినదని బ్రిటిషు ప్రభుత్వమువారుకోరిరి ౧౯౩౦ నుండి, ఇరాకుద్వారా సైన్యములను పోనిచ్చుటకు అనుకూల్యమేర్పరచుటకు ఉభయపక్షములు చర్యలుతీసుకొనుచుండినవి, అందువల్ల కొన్ని బ్రిటిషు సైన్యాలు చేయబడిన ఏర్పాట్లప్రకారం ఇరాకుద్వారా వెళ్లుటకుగాను బస్రాలో ఏప్రిల ౧౮వ తేదిని దిగినవి, ఈ సందర్భమున విదేశరేడియోలు ప్రచారించిన వ్యాఖ్యానములు ఆధారరహితమైనవని తెలియజేయడమైనది, మనరాజ్యము యొక్క హక్కులను, స్వాతంత్ర్యమునుగురించి ప్రభుత్వమువారు జాగ్రత్తగానున్నారు వీటికి ఏహానిభంగం కలుగనీయరు"

జిబ్రాల్టరు రక్షణ లెక్కువచేయబడుట

ఇటీవల జిబ్రాల్టరు రక్షణలను అధికమొనర్చినారు.

జిబ్రాల్టరుకొండ ఉత్తరభాగపంక్తియు ౯ అడుగుల వెడల్పు, ౧౦౦ అడుగుల లోతుగల కందకము ఏర్పాటుచేయబడినది సముద్రమట్టమునకు క్రిందుగా కొండలో ఆశ్రయములు త్రవ్వబడినవి బరువు ఫిరంగులు, విమానఘ్నరక్షణలు చాలాబలపరచబడినవి యుద్ధసామగ్రి ఆహారవస్తువులు చేర్చనిదిన మేలేదు

స్పెయినుకు బ్రిటిషుఋణము

ఇటీవల బ్రిటను స్పెయినుకు అప్పిచ్చుట ఏప్రిలు ౨౩వ తేది బ్రిటిషుపార్లమెంటు గురించి కామన్సుసభలో ప్రతిపక్షసభ్యులు తీవ్రంగావిమర్శించిరి— ఈడబ్బు సేనగా జర్మనీకి చేరునని నైటాసర బిల్ జోసయా వెడ్జివుడ్ (స్వతంత్ర)గారనిరి ఏమైనాడబ్బు మిగులపెట్ట వీలగునా, స్పెయినులో సర్ సామ్యుయల్ హోరుగారు బ్రిటన్ ప్రతినిధిగా నుండుట ఖర్చు దారిగానుండలేదా అనికూడ జోసియాగారడిగిరి

ప్రధాని చర్చిలుగారు జవాబిచ్చుచు, గతసంవత్సరం స్పెయినుపైన యుద్ధానికిదిగునని అనేకమందిఅనుకొనిరి, గాని మనరాయబారి అద్భుతంగాపనిచేయుటవల్ల సంబంధం చెడిపోకుండ బాగుపడుచున్నదనిరి

స్పెయినుకు ఈసొమ్ము ఇచ్చుట దేశంలో చాలా ఆందోళనకలిగించుచున్నది స్పెయినుపత్రికలలో ఏమాత్రంకృతజ్ఞతగాని కనబడుటలేదని కార్మికసభ్యుడు ఆన్యూరిన్ బెవిన్ గారనిరి

ఈవిధానమునుగురించి బాగుగా ఆలోచించి, మనకును, స్పెయినుకును తగవుఏర్పడుటకు ఏమాత్రంసాకుగూడా యివ్వదలచనందున, స్పెయిను ప్రజలు మాడిపోతున్నందున, కృతజ్ఞతాప్రకటనలు లేకున్నను, బ్రిటను, అమెరికాలు తలచితే సహాయముచేయుదగినట్లుగా స్థితిగతులున్నవని ప్రధాని చర్చిలుగారు తెలిపిరి

మరొకప్రశ్నకు డా॥ డాల్టనుగారుజవాబిచ్చుచు, లిస్బనునుండి జర్మనీకి ఆహారసామగ్రి ఎక్కువగా ఎగుమతిఅగుటలేదని అనిరి

ఆగ్నేయ యూరపు పంపకము

జర్మనీ, ఇటలీ యుగోస్లావియా ప్రక్కనున్న దేశాల ప్రతినిధులు ఆగ్నేయయూరపు పంపకమునుగురించి ఆలోచించుటకు యుద్ధము ముగిసిన తర్వాత సమావేశమగుదురని ఒకవిలేఖరి తెలుపుచున్నాడు

నార్వే-రష్యా ఒడంబడిక

నార్వే రష్యాలమధ్య వర్తకపు ఒడంబడిక కుదిరినది—సంతకములు ఆయినవి— ఈ ఒడంబడికవల్ల ౪ కోట్ల క్రోనర్ల విలువగల సరుకువ్యాపారము జరుగును.

అమెరికానుండి అంట్లాంటిక్ ఓడలు

అమెరికా ప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వమునకు ౨౦ టార్పెడో నావలు పంపును ఆనావలు అట్లాంటిక్ సముద్రముమీదగా వచ్చుచున్నవి గంటకు ౪ మైళ్ళవేగమునవచ్చుచున్నవి కెనడాలో కొన్నియుద్ధనావలను అమెరికావారు నిర్మింపగలరు

ఫ్రాన్సుకు హెచ్చరిక

ఏప్రిలు ౨౬వ తేది "అండను టైమ్సు" పత్రిక యిట్లు వ్రాసినది —

"ఫ్రాన్సుతో ఒప్పటు చూపనిచో జర్మనులు లిబియాలో ప్రవేశింప గలిగియుండెడివారు కారు పూర్వమిత్రమగు ఇంగ్లాండుపై యుద్ధముచేయుట మాకు గౌరవవిరుద్ధము అని ఫ్రాన్సు అధిపతి యగు పెటెయిను గారుచెప్పిరి కాని ఫ్రెంచి మంత్రియగు డార్లాను గారును జర్మనుఆక్రమిత ఫ్రాన్సు భాగములోని ఫ్రెంచిరాయబారియు వేరువిరుద్ధముగా చెప్పిరి, డార్లాన గారు చెప్పినట్లుగానే ఫ్రాన్సు ఇప్పుడు ప్రవర్తించుచున్నది పెటెయినుగారు గాని, ఫ్రెంచిప్రజలు గాని బయటకుచెప్పు మంచి మాటలను ఒట్టిగాక వారిచర్యలనుబట్టి, ఫ్రాన్సుపట్ల తానవలంబింపవలసిన వైఖరిని బ్రిటిషు ప్రభుత్వము నిర్ణయించుకొనును జర్మనీకి సరుకులు పోకుండ ఇంగ్లండు అమలుపరచుచున్న దిగ్బంధనపద్ధతికి ఫ్రెంచి నావలను లోను జేయక తప్పదు అందుకు కోపంవచ్చి అల్జియరులోనలి ఫ్రెంచినావ లెదిరించుచో తగినచర్యగైకొనుట తప్పనిసరియగును"

జర్మనులతో ఫ్రాన్సు సహకారఫలితము

బ్రిటిషునౌకలు సముద్రములందు తిరుగుచు జర్మనులకును, జర్మనులు గెలిచి వశపరచుకొన్న రాజ్యాలకును సరకులను పోనీయకుండ చేయుటకై యత్నించుచున్న సంగతి అందరికిని తెలిసినదే ఇప్పుడు యూరపుఖండంలో కొన్ని స్వీడను, స్విట్జర్లాండు, స్పెయిను, పోర్చుగల్లు అను తటస్థరాజ్యాలున్నవి ఈరాజ్యాలకు కావలసిన సరకులను బ్రిటిషువారు ఏఏసరకులు ఆదేశాలలో ఎంతెంత లభించుచున్నవో సరిగా లెక్కలు తెలిసికొని ఆలెక్కలుపోగా మిగిలిన అవసరమైనంత సరకును మాత్రమే ఆరాజ్యాలకు పోనిచ్చుచున్నారు

ఫ్రాన్సులో జర్మను లాక్రమించని భాగము జర్మనులకు లొంగి దిగాదని పెటెయినుగారనుచున్నారు కాని పోయిన అక్టోబరులో మాంటాయిరీలో ఫ్రెంచిప్రభుత్వమువారును జర్మనులును ఆర్థికవిషయములలో పరస్పర సహకారము చేసికొనుటకు ఒకఒడంబడిక చేసికొనియున్నారు ఇప్పుడు ఫ్రెంచిప్రభుత్వములో ఒకమంత్రియగు అడ్మిరల్ డార్లాన్ గారి పరిపాలన చర్యలుకూడ అట్టిసహకార సూత్రప్రకారమే జరుగుచున్నవి ఫ్రాన్సులోని ఆహారపదార్థములను సరకులను జర్మనులు తీసికొని పోవుచున్నారు కనుక ఫ్రాన్సుకు పోనిచ్చు సరకు జర్మనులకే ఉపయోగించునని యు, ఫ్రాన్సకు సరకులను పోనీయరాదనియు 'యార్కషైర్ పోస్ట్' అనేపత్రిక హెచ్చరిక చేయుచున్నది ఫ్రాన్సుసహకారంతోనే జర్మనులు ఉత్తర ఆఫ్రికాలో చేరుచున్నారు అట్లుచేరి అట్లాంటిక్ సముద్రముపై తమకు నిరాటంకమైన సంచారము సాధ్యమగుటకు దక్షిణాఫ్రికాలోని ముఖ్యములైన రేవులను పట్టుకొన చూచుచున్నారట

నౌకాయుద్ధము

అట్లాంటిక్ సముద్రంమీదుగా బ్రిటిషువారికి అమెరికానుండి యుద్ధసామగ్రి చేరకుండ జర్మనులు చాలపట్టుదలతో ప్రయత్నాలు చేయుచున్నారు ఇప్పుడు అట్లాంటిక్ సముద్రంలో జర్మనులు ఎక్కువగా అంతర్గామినౌకలను పంపుచున్నారు అవి బ్రిటిషువరకు తెచ్చు ఓడలను మధ్యలో ముంచివేయుచున్నవి అందుచే బ్రిటిషువారు అమెరికా రేవులనుండి బ్రిటిషు రేవులవరకు ఉండే ౨౦౦౦ మైళ్ళపొడవున ౫౦ డిస్ట్రాయరులు నౌకలను నిరంతరము కాపలాయుంచినచో జర్మనుజల అంతర్గాముల అటకాయింపు తగ్గునని అమెరికావారు సలహానిచ్చుచున్నారు

౧౯వ తేదినుండి ౨౧వ తేదివరకు బ్రిటిషువారు ఒకజర్మనుజలాంతర్గామిని ముంచినారు ౩౩ బిటిషుజలాంతర్గాములు పడవలు జర్మనీ నార్వేరేవులపై ఏప్రిలు ౨౦వ తేదిన దెబ్బలుతీసినవి

హిందువుల పండుగలు.

కర్త—సు ప్రతాపరెడ్డిగారు

అపూర్వ పరిశోధనతోను సమగ్రచర్చతోను, కూడినట్టది. ద్వితీయముద్రణము కొలదిప్రతులే మిగిలినవి మరల ముద్రింపబడదు.

పుటలు 300 ఆకర్షకచిత్రపటములు.

వెల ౧ రూ॥ మాత్రమే.

ప్రాప్తిస్థానము:—

గోలకొండ పత్రికాలయము హైద్రాబాదు-దక్కన్

అమెరీగారి దురదృష్ట వచనములు

గాంధిమహాత్ముని తీక్ష్ణవిమర్శ

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభ ఏప్రిలు ౨౨ వ తేదీన సమావేశమైనపుడు ఇండియాసెక్రెటరీఅగు అమెరీగారు, భారతదేశంలో కాంగ్రెసుమంత్రివర్గములు పాలనచేసి రాజీనామాలిచ్చినట్టి రాష్ట్రములలో గవర్నరులు సర్వాధికారముతో పాలించుట, మరొక సంవత్సరకాలము చెల్లునట్లు చేయుటకు పార్లమెంటువారి అనుజ్ఞనిచ్చు ఒక తీర్మానమును ప్రవేశపెట్టిరి ఇదివరలో కాంగ్రెసుమంత్రివర్గములు రాజీనామాల నిచ్చినప్పుడే ఇటువంటిఅజ్ఞనొకదానిని ఇండియా సెక్రెటరీగారు పార్లమెంటువారిచే ఆమోదింపజేసియుండిరి. ఇపుడుఆఅజ్ఞ చెల్లెగడువు పూర్తియగుటచే మరొక సంవత్సరకాలము అదిచెల్లునట్లు చేయుటకై అమెరీగారిప్పటితీర్మానమును ప్రవేశపెట్టిరి.

ఆసందర్భములో ఉపన్యసించుచు అమెరీగారు బెంగాలు, అస్సాం, సింధు పంజాబురాష్ట్రములలో మంత్రివర్గపాలనపద్ధతి జరుగుచునే యున్నదనియు మొత్తము బ్రిటిషిండియాలోని జనంలో మూడవవంతు ఈరాష్ట్రములలో నున్నదనియు చెప్పిరి, కాని తక్కినరాష్ట్రములలో కాంగ్రెసు ఉన్నతాధికారుపచర్యచే ౨౦౦౦౦౦౦౦౦ మంది జనులకు మంత్రివర్గపాలనపద్ధతి లేకుండ పోయినదనిరి కాంగ్రెసువారిట్లుచేసినందుకు అమెరీగారు ఆక్షేపించిరి జిన్నాగారి పాకిస్థానవిధానముకూడ మంచిది కాదనుటకు ఇప్పటి బెంగాలుపరిస్థితులే నిదర్శనమనిరి

తర్వాత అమెరీగారు పోయిన ఆగస్టునెలలో చేసినసూచనలనే మరలచేయుచు భారతదేశరాజకీయస్థితియొక్క ఉదిలత్యముడొమినియన్ స్టేటస్ అని బ్రిటిషువారొప్పుకొనుట గొప్పవిశేషమనిరి ఈలత్యమును భారతదేశము చేరినట్లు ప్రకటించుటకు రెండుషరతులున్నవనిరి ఒకటి భారతదేశంలో బ్రిటిషువారు చిరకాలము సంబంధమును పెట్టుకొనియున్నందువలన వారికిరావలసినబుణములు రెండవది రాత్రి శాత్రరాజ్యాంగమును భారతదేశమందలి ముఖ్య పక్షాలవారలందరును సమ్మతించి నిర్మించినచో ఆరాజ్యాంగము అమలు చేయబడును

కాంగ్రెసుమంత్రివర్గాలు పోయినందుకు ప్రజలు ఖేదపడక, గవర్నరుల పరిపాలనకు తలయొగ్గియున్నారని అమెరీగారు చెప్పిరి. కాంగ్రెసు మంత్రివర్గాలు కాంగ్రెసుపార్టీ ఉన్నతాధికారుల అజ్ఞలకనుకూలముగా రాజీనామాలనిచ్చు పద్ధతి చాల ఉపద్రవకరమైనదనిరి కాంగ్రెసు కోరుచున్న పద్ధతికి ముసల్మానులును, సంస్థానాధీశులును అంగీకరించుటలేదు కాబట్టి ఇపుడు రాజ్యాంగమును మార్చవీలు లేదని అమెరీగారు ఖండితముగా చెప్పిరి బ్రిటిషుపరిపాలనవల్ల భారతదేశంలో ఐక్యము, శాంతి శాసనప్రకారము పరిపాలన అనేవి సిద్ధించినవనిరి గాంధిమహాత్ముని శాసనోల్లంఘనోద్యమమును అమెరీగారు తప్పనిరి సప్రూగారి అధ్యక్షతన బొంబాయిలో జరిగినసభలో చేయబడిన సూచనలను తాను ఆదరంగా ఆలోచించగలననిరి

అమెరీగారి ఉపన్యాసానంతరం వింటర్టన్ గారు భారతదేశంలో యుద్ధసామగ్రి ఉత్పత్తి ఏమాత్రం హెచ్చినదని అడిగిరి అమ్మాన్ గారు అమెరీగారిని ఇండియాకుపోయి శాంతపరచవలసినదనిరి ఇక్లేరాబర్ట్సుగారు భారతదేశంమీద తమకుఅభిమానంకారిపోతున్నట్లుగా భారతీయులను యుద్ధప్రయత్నాలలో ఇప్పటికంటె ఎక్కువగా చేయ్యకొనవలెననిరి ఇదంతయు ఒక గొప్ప నటనమే

గాంధిమహాత్ముని విమర్శ

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో అమెరీగారి ప్రకటననుగూర్చి గాంధిమహాత్ముడీక్రిందివిధముగ విమర్శనచేసినారు

"భారతదేశమునుగూర్చి కామన్సుసభలో చర్చనుగురించివచ్చిన దీర్ఘవార్తనుచూచి నేను ఖేదపడినాను. విపత్తులో జనులవ్యాకులము మృదువైనాస్త్రమునుగ్రహించి జాగ్రత్తవహింపవలెనని మనమెరుగుదుము, కాని బ్రిటనుయొక్క విపత్తుచే అమెరీగారిహృదయము ఏమాత్రమైనను మారకఅట్లే కఠినముగానున్నదనుట స్పష్టము, ఈకాఠిన్యమును మాడగా, కాంగ్రెసుఎమరొక్కనుచున్న ప్రతిఘాతములు ఎంతమితిమీరినవిగానున్నవు, అదితన అహింసావిధానమునకు కట్టుబడియే యుండవలెననుఅభిప్రాయము మరింతదృఢమగుచున్నది

"భారతదేశంలో వాస్తవముగానుండే స్థితిని, ఎవరికైనానిచూడగానే కనిపించు విషయములను మహాతిరస్కారముగా కృతికారముచేయుటవల్ల అమెరీగారు బ్రిటనుకేమాగొప్ప మేలుచేసినానను కొనుచుండవచ్చునుకాని అటిదేయిలేదు బ్రిటిషుపరిపాలనచే భారతదేశమునకుశాంతిసిద్ధించినదనివారు మహాతొందరగాచెప్పినారు దక్కనులోను, అహమ్మదాబాదులోను ఏమిజరుగుచున్నది యు వారెరుగరా? ఈరెండుచోట్లలో శాంతిరక్షించుటకెవరుబాధ్యులు? ఏదిఏట్లయినను బెంగాలు స్వపరిపాలనమున్నదను సమాధానమువారు నాకొప్పజెప్పకుందురుగాక! ఆ స్వపరిపాలనమువింత అపహాస్యముగానున్నదో వారికితెలుసును ఆటువంటివసరాలువచ్చినపుడు కీలుబొమ్మలవంటి మంత్రులు కాంగ్రెసు బహిష్కరించినవారైనను, లీగు బహిష్కరించినవారైనను, మరేదిబహిష్కరించినవారైనను వారలకుఎంత తక్కువఅధికారమున్నదో అమెరీగారికి తెలుసును

"ఇన్నాళ్ళ బ్రిటిషు పరిపాలనముతర్వాత ప్రజలు కొద్దిమందిదుష్టులకు ఏమియు చేయలేనంత పౌరుషహీనులుగానుండుట ఏలయని నేనుప్రశ్నించుట సందర్భోచితముగా నుండును కొద్దిమంది దుష్టులకు ఇండ్లుకాలిండు తగులబెట్టుటకును హత్యలుచేయుటకును దోచుకొనుటకును అనుకూలమైనసమయము లభించినదని కేవలము భయపడి వేలకొలదిమంది ప్రజలు తమయిండ్లనువదలి పారిపోవుచుండుటనుచూచుట మనకంటె ఎక్కువగా బ్రిటిషువారికే తలవంపైనసంగతి ప్రభుత్వమునిచేసుకొనట్టుకొన్నతర్వాత దేనికి మొదటి విధి తనప్రజల ఆత్మరక్షణము చేసికొనగలుగునట్లు చేయుటయైయున్నది కాని విదేశీయమైనట్టి బ్రిటిషుప్రభుత్వమునకు భారతదేశపౌరులకు ముఖ్యమైన ఈక్షేమముసంగతి ఎందుకుకావాలె? కనుక అది ఈప్రజలను ఆయుధముల నుపయోగించుకొనకుండ చేసినది

"అమెరీగారు భారతీయసేనలనుగురించి చేసిన రమ్యమైన ప్రశంసయంతయు భారతదేశములో ఎవరిని గాని ఆకర్షించజాలదు. ఎందుకనగా, కాంగ్రెసువారి అహింసమాటనటుంచి, భారతదేశీయులకు ఆత్మరక్షణను నేర్పి దానికి కావలసిన సాధనసంపత్తిని యిచ్చినతర్వాత, భారతదేశము తనంతటతాను బ్రిటనుయొక్క మిత్రమైనచో, యూరపుఖండమందలి రాజ్యములన్నియు ఏకమై నాశముచేయజూచినను బ్రిటనును ముట్టనైనను ముట్టలేకయుండెడిది

"భారతదేశములోని రాజకీయపక్షములు ఒక మాటకువచ్చిన చాలును, బ్రిటను అట్లు భారతదేశమునకంతటికిని సమ్మతమైనకోరికను రిజిస్టరుచేయును—అని అమెరీగారు ఇదివరలో చెప్పినమాటనే మరల చెప్పుటచే భారతీయుల తెలివిని తిరస్కరించినట్లయినది భిన్నపక్షములకలియకుండ ఆటంకపరచుట బ్రిటనుయొక్క సంప్రదాయవిధానమని నేను అనేకపర్యాయములు నిరూపించియున్నాను—భేదోపాయము బ్రిటను సగర్వముగా అవలంబించిన దురాలోచితపద్ధతి, భారతదేశంలో భేదములేర్పరచుటకు బ్రిటిషు రాజకీయవాయకులే కారకులు బ్రిటిషుకు భారతదేశము లొంగియుండునంతకాలము ఈభేదములిట్లే యుంటుండగలవు

"కాంగ్రెసుకు ముస్లింలీగుకుగలభేదము మరదృష్టమువల్ల తొలగించరానిదిగానున్నదని నేను ఒప్పుకొందును ఇంతేను అది గృహచ్ఛిద్రమని బ్రిటిషు రాజకీయనాయకులు ఒప్పుకొనరా? వారిని భారతదేశమునుండి వెళ్లిపొమ్మనిండు అప్పుడు, కాంగ్రెసులీగు, తక్కినపక్షములన్నియు ఒకటియై భారతదేశపరిపాలనకుతమలో తామొకపద్ధతిని నిరయించుకొనుట తమకు క్షేమకరమని గ్రహించగలవని నేను మాటయియ్యగలను అది శాస్త్రీయముగానుండకపోవచ్చును పాశ్చాత్య పద్ధతులలో దేనినిగాని పోలియుండకపోవచ్చును, కాని అది స్థిరమైనది గానుండగలదు అటువంటిసుఖపురోజులవచ్చువరకు మేము మాలోమేపోట్లాడుకొనుచుండవచ్చును—కాని ఛదేశరాజ్యముయొక్క సహాయమును తెప్పించుకుందుటకు మేము అంగీకరించినచో అదురవద్ద బహుశా ఒకపక్షము రోజులు మాత్రముండును దానివల్ల ఇపుడు యూరపుఖండంలో ఒకరోజులో ఎగిరినన్ని తలకాయలుండవల్ల ఎగరవు ఎందుకనగా బ్రిటిషుపరిపాలన కృపచే మేము సంపూర్ణముగా నిరాయుధుల మైనాము

"అమెరీగారుయథార్థమును పూర్తిగా నిర్లక్ష్యముచేసి కాంగ్రెసుయిస్తే అంతాయివ్వవలెను లేకుంటేఏమీవద్దు' అనిఅనుచున్నట్లు చెప్పి, ఏమీ ఎరుగనిసభాసదులను తప్పుత్రోవబట్టించినారు బ్రిటిషువారిమనస్సులను ఆకర్షించుటకై కాంగ్రెసు పూనాతీర్మానమువరకుదిగివచ్చెనన్ సంగతి వారుజ్ఞాపకముంచుకొనదగును బొంబాయిలో కాంగ్రెసు పూనాతీర్మానమును రద్దుచేసినపుడు, నేను యిపుడు బ్రిటిషుప్రభుత్వముభారతదేశమునకు స్వాతంత్ర్యమునీయజాలదు, స్వాతంత్ర్యమిచ్చినట్లు ప్రకటించజాలదుఅనియు, అందువల్ల, ఇప్పటికిమనము వాక్స్వాతంత్ర్యము (వాక్స్వాతంత్ర్యము సంపూర్ణముగాయివ్వబడినచో తృప్తిచెందగలెననియు స్పష్టముగచెప్పియుంటిని ఇది యిస్తేఅంతాయివ్వండి, లేకుంటేఏమీవద్దుఅని అడుగుటయా? అమెరీగారుఈవిధముగా తలచేటప్పుడు బ్రిటిషుప్రభుత్వము తన అస్తిత్వమునకేపోరాడుచున్నంతకాలము దానికిచిక్కుకలిగించరాదనుతలంపుతో కాంగ్రెసు తనకోరికనుబాగుగా ఆలోచించి తగ్గించుకొన్నదని ఒప్పుకొనేటంత సామాన్యమైనఔదార్యము అమెరీగారికుండునని ఆశించుట చాలాఎక్కువదేయగును అటువంటి ఔదార్యంలేకుండా, వారుకాంగ్రెసు మొత్తదనము లేనిపించును కాంగ్రెసుయొక్క శాసనోల్లంఘనమువరకిని ఆక్షేపించలేదనుచున్నారు

"భారతదేశముయొక్క సంపదనగూర్చి వారి మాటలను చూచుసరికి నాలోప్రాణములో లోపలనే లేచిపోయినట్లయినది అదిఎప్పటిదో పౌరాణికకథయని నేనుఅనుభవమువీద చెప్పుచున్నాను భారతదేశమందలి లక్షలజనులు అంతకంతకెక్కువగా బికారులగుచున్నారు వారల అన్నవస్త్రములు అతిహీనములైనవి ఒక్కరిఆధిపత్యముక్రిందనే పరిపాలనఉండుటవల్ల వారలకులో ది అదాయవ్యయములను చూపగలిగినాను కాని అదినానాటికి కృశించుచున్న లక్షలకొలదిజనులు సంపన్నులనుటకు నిదర్శనముకానుండుటమాత్రమేగాక, బ్రిటిషుపాదముక్రింద భారతదేశమునలిగిపోవుచున్నదనుటకు అడగట్టనిదర్శనమైయున్నది రైతులస్థితి తెలిసిన ప్రతిభారతీయునకును ఈనిరంకుశపరిపాలనకు ఎదురుతిరుగుటవిధియైయున్నది ఈనవుఅదృష్టవశమున భారతీయులతిరుగుబాటు ప్రశాంతమైనది శాంతముతోపయత్నములతోనే భారతదేశము తనప్రకృతికితగినస్థితిని పొందగలుగునని నాఆశ

"అమెరీగారి మాటలను సవిశల్యపరీక్షచేయుట నామనస్సుకు కష్టమైనపని దానినింతటితో విరమించెదను వారిమాటలను ఈమాత్రపు విమర్శచేసినందుకే నామనస్సుకు బాధగానున్నది కాని అవిమరీతప్పుడుత్రోవబట్టించునవి గాకుండ ఉన్నట్లు, అదురదృష్టవచనములలోని పెద్దతప్పులను కొన్నిటినైనను నేనుచూపకుండినచో విధిభ్రష్టుడనగుదునని తలచినాను మా దంపట్లప్రజలపై వారికిఉన్న ఆ పరిహాసాధికారముతో వారుతృప్తిచెందియుండవచ్చునేమో"

బద్దంఎల్లారెడ్డి గారిదిగ్బంధనం

కరీనగరం ౨౨-౭-౫౦

(ఒకవిలేఖరి)

తేది ౨౧-౭-౫౦ ఫ సాయంకాలము బద్దం ఎల్లారెడ్డిగారిని జిల్లాపోలీసు D S P. గారు సిరిసిల్లతాలూకాలోని లింగంపల్లియనుగ్రామములో వారిఅత్తవారియింటిలోనుండగా వెళ్లి మన ప్రభుత్వకాన్సిలునుండి తేది ౧౬-౭-౫౦ ఫ వెలువడిన Abstainment Order Section 25 (1)(d)(e) (f) of the Defence of Hyderadad Rule) హైదరాబాదు శాంతిరక్షణచట్టప్రకారముతీసికొనివచ్చి వారిస్వగ్రామమగు గాలిపల్లిలో ఈక్రిందివిధముగా నిర్బంధించినారని తెలియుచున్నది

ఈఆజ్ఞ తరువాజ్ఞ వెలువడువరకు వర్తించును స్వగ్రామమగు గాలిపల్లిని విడచిబయటకు వెళ్ళకూడదు స్థానికపోలీసు గానిలేకుండిన పోలీసుపటేలుగాని ప్రతి ౨౪ గంటల కొకపర్యాయము గ్రామములోనున్నది చూచుచుండవలయును

ఆగ్రామములో నివసించువారుతప్ప, దగ్గరబంధువులుతప్ప అన్యులతో కలయుటగాని ఉత్తరప్రత్యుత్తరములుజరుపుటగాని నిషేధింపబడెను ఏపత్రికలోపత్రములైన లేఖలైన ప్రెస్‌మూలముగా ప్రకటించుటలో పాల్గొనుటనుండి నిషేధింపబడెను

మరియు ఏలాటిసభలు సమావేశములలో పాల్గొనుటగాని ఉపన్యసించుటగాని నిషేధింపబడినవి

ఫ్రెంచిప్రభుత్వానికి బెదరింపు

లావల్‌ను మధ్యపిలిచి వారిని మార్షలు పెటెయిను తనప్రభుత్వంలో చేర్చుకొన్నచో తప్పు, అనాక్రమితఫ్రాన్సుకు యుగోస్లావియాగతి పట్టగలదన్నదని ఒకపత్రికయొక్క విషీవిలేఖరి తెలుపుచున్నాడు

షూనర్ ఆమోదము

స్పెయిను ప్రభుత్వాధిపతియగు ఫ్రాంకోనేనాగి ఇంకనే తటపటాయించుచున్న, జర్మనుసైన్యాలను స్పెయినుద్వారా పోనీయ వలసినదని జర్మనులకోరిక్కను స్పెయిను విదేశాంగమంత్రి షూనరు బలపరచుచున్నాడట

అడ్మిరల్ డార్లాన్ పారిస్‌కు వెళ్లుట.

జర్మను ఆక్రమణాధికారులతో మాట్లాడుటకు ఏప్రిలు౨౩వ తేది డార్లాన్ గారు పారిస్‌కు వెళ్లిరి. ఫ్రాన్సు, జర్మనీ, ఇంకాఎక్కువ చురుకుగా సహకారమొనర్చు విషయమునుగురించి జర్మనుల భావాలు అతనికి తెలుపబడును.

జర్మనీకి అనుకూలంగా ఫ్రాన్సు పరిశ్రమలను బలపరచుచూ దానికిబదులు కొన్ని సౌకర్యాలిచ్చుటకు జర్మనీసిద్ధముగా నున్నదని విషీవారుఅనుకొనుచున్నారు ఫ్రాన్సుద్వారా స్పెయినుకు జర్మను సైన్యాలునడచుటకు అనుమతించవలెనని గాని, ఫ్రెంచిరేవులను జర్మనులపర మొనర్చవలెనని గాని జర్మనులుకోరిరని అనుకొనుచున్నారు,

విషీద్వారములలో సాయుధరక్షకుల కావలా

విషీద్వారములవద్ద సాయుధరక్షకులు పైరాయిచ్చుచున్నారు "ధుబలో మరఫిరంగులు నిలవబెట్టబడినవి అని "న్యూయార్కుటైమ్సు పత్రికయొక్క విలేఖరి అనుచున్నాడు క్రొత్త నాజీఅనుకూల ఫ్రెంచిపక్షమువారు సాయుధులై తిరుగుబాటుచేయుదురనే భయంవల్ల ఈచర్యలు తీసుకొనబడునని అధికారులు భయపడుచున్నారు మార్షలు పెటెయినును పదభ్రష్టునిచేసి, ఆతనిస్థానే వాహాల్ ను ఏర్పరచుటకు యత్నంజరగివచ్చునని అధికారులు భయపడుచున్నారు ఈనాజీఅనుకూలపక్ష ప్రధానస్థానముపారిస్

ఆంధ్ర వాఙ్మయ సేవాసమితి చతుర్థ వార్షికోత్సవం

బూర్గంపాడు, ఖుర్దాదు ౨౮

వృషనామసంవత్సర వైశాఖశుద్ధ౧౩ శుక్రవారంతోజన అనగా ౯-౫-౪౧వ తేదీ తారీఖున ఆంధ్రవాఙ్మయ సేవాసమితి కార్యస్థాన భవనమునందు చతుర్థ వార్షికసమావేశమున్నూ, సర్వసభ్యసమావేశమున్నూ జరుపగలందులకు నిశ్చయింపబడినది గావున సభ్యులెల్లరు తత్సమావేశములకు దయచేసి కార్యక్రమము జయప్రదమొనర్చుటకు కోరుచున్నాను

వెల్లంకొండ విశ్వనాథరావు, అధ్యక్షుడు.

గోలకొండ గ్రంధాలయం

దివ్యవాణి-విజయసంచిక

పుటలు ౧౭౮—౬౬ జేసీ ౧ కులకత్త వెల ౧-౮-౦ బి-జి- చం దాదారులకు ౧౨ అణాలు ప్రా ప్తిస్థానం, దివ్యవాణికార్యాలయం సికింద్రాబాదు-

ఈసంచికను దివ్యవాణిపత్రికవారు గతవిజ యాదశమినాడు తీయవలసియుండిరట-శారద్యాను యనందన బాల్యవివాహనిషేధశాసనాన్ని పడ గొట్టించి విజయ పొందినందున విజయసంచికఅ నుపేరు మరొకరీతిగాఅన్వయించుకొని సగౌ భానసతీవారు ఇందలిపటాలవివరణతుదిలో ఇ చ్చినారు కొన్నివిశిష్టతాయుక్తములైనవి ఎట్లన అందుకొకఉదాహరణము ౨౧ దండానారాయ ణశ్రేష్ఠిగారు వీరుధైర్యసాహసౌదార్యగుణములు కలవారు

ఇందలివ్యాసములలో విశేషభాగమువూర్వా చారము సమర్థనముచేయునట్టివి విశేషముగా సంస్కర్తలదూషించునట్టివి కురుగంటి వేంకటర మణశాస్త్రిఅనువారు "విజ్ఞానముసాధనము" అను వ్యాసములోనిట్లువ్రాసినారు "ప్రస్తుతకలికాల మందు పాశ్చాత్య వేషభాషాచారాది మోహితు లై సంఘసంస్కర్తలు మహాత్ములు, దేశభక్తులు దేశోద్ధారకులు ఆర్యసామాజికులు కొం దరు శౌచాచారాదిహీనులై అక్రికులగు శమవూ గ్యులనుదూషించుచు వేదశాస్త్రవిముఖులై (ఉ చ్చరింపరానిపదమును ఇచ్చటవిడుచుచున్నాము) ఉదరపరాయణులై అస్తజనులను"

ఇందురాయప్రోలు సుబ్బారావుగారివంటివా రి పద్యాలుచాలారమ్యముగావున్నవి సంస్కా రుల దూషించనివ్యాసాలు కొన్నికలవు అవిసార స్వతసంబంధమైనవి ఉందుమెచ్చుకోతగినవి స న్నిధానం ...ర్య నారాయణశాస్త్రిగారి ఆముక్తమాల్యదచర్చ రం గాచారిగారిదేశికవిత బిదురువెంకటశేషయ్యగారి ప్రాచీననవ్యకవితఅనునవి ప్రశంసాపాత్రమైన వ్యాసాలు

ఈసంచిక మొత్తముపై పూర్వాచారాభిమా నులకు ఉపయుక్తమైనదిగాకనబడుచున్నది తమ దృక్పథముప్రకారము అలస్యమైనసుపరిశ్రమిం చి ఒకసంచికనువెలువరించిన దివ్యవాణివారు ప్రశంసాపాత్రులు

సత్యాగ్రహవార్తలు

వర్ధాలో శ్రీసేతు జమ్నులాలు బజాజుగారి కడపటి కుమారుడు శ్రీరామకృష్ణ బజాజుగారు సటోడా గ్రామమున యుద్ధప్రతికూలోపన్యాస మిచ్చిన నేరమునకై ఏప్రిల్ ౨౩వతేదిన కఠినశిక్ష విధింపబడిరి

హింగణ్‌ఘాట్ నివాసి అబ్దుల్ లతీఫ్ గారు ౨౩ వతేదిన సత్యాగ్రహంచేయగా అరెస్టుచేయబడిరి.

న్యూఢిల్లీ,ఏప్రిలు ౨౮ —

బులాండ్ సహరులో సత్యాగ్రహంచేసి పట్టు పడని ౫గురు సత్యాగ్రహులు ఢిల్లీకియాత్రసాగిం చిఏప్రిలు ౨౫వతేదినఢిల్లీకిచేరిరి వారిధవిస్యతా- ర్యక్రమంగూర్చి మహాత్ముని ఉత్తరువులకై వారు వేచియున్నారు

వార్ధాగంజి ఏప్రిలు ౨౩ —

శ్రీ ఆర్ కే సిద్ధ్వా ప్రా ఘనశ్యామ దాస్ మున్నగు సింధురాష్ట్రకాంగ్రెసు నాయ కులు మహాత్మా గాంధిగారికి సింధులో ప్ర స్తుత పరిస్థితులను తెలిపి సింధులో సత్యాగ్ర హోద్యమంలో చేసుటకై అనుమతి కోరుటకు ఏప్రిలు ౨౫వతేదిఉదయం బర్మాకుచేరి మహ్యా హ్నం సేవా గ్రామంలో మహాత్మా గాంధిగా రితో కలిసిమాట్లాడిరి

సంభాషణల అనంతరం వాటివిషయమై అదు గగా రాయబారినాయకుడు శ్రీ ఆర్ కే సి ధ్వాగారిట్లుచెప్పిరి —

మేము మహాత్మా గాంధిగారికి ౯౦నిముషము లసాటుపూర్తిగా సింధులోస్థితిని వివరించిసత్యా గ్రహంచేయుటకు వారిఅనుమతిని కోరితిమి ఈ విషయమై మౌలానాఅబ్దుల్ కలాంఆజద్‌గారి ని ర్ణయమును తారుమారుచేయుట మహాత్మునికి యి ష్టములేదనియు సింధులో ప్రజలభద్రతవిషయమై ఆలోచంచినప్పటికిని అచ్చట సత్యాగ్రహముచే యుట న్యాయముకాదనియును మహాత్ముడు తమకు చెలిపి కాంగ్రెసువాదులు నిర్మాణ కార్యక్రమా న్నే సాగిస్తుండవలెనని కోరిరి,

శ్రీసిధ్వాగారు సాయంత్రం కరాచీకివెళ్లిరి

పత్రికలనిషేధము

ఢిల్లీనుంచిలో ప్రకటింపబడు ౧౨ పత్రి కలను హైద్రాబాదురాష్ట్రములోనికివచ్చుటకు వె లవిచ్చినారు ఎనిమిదిపత్రికలకుమాత్రము సెలవి య్యలేదు

మాన్వత్‌లో అల్లరి

పర్భనీజిల్లా సాత్రతాలూకాలోని మాన్వత్ గ్రామములోని సాలేవాడలో హిందువులు భజ నచేసుకొనుచుండగా కొందరుముస్లిములు ఆటం కపరచిరనియు అందుపైపోలీసుఅమీనుతో మెం బర్లెట్టగా వారుస్వయముగావచ్చికూర్చుని తనప ర్యవేక్షణలో భజనకుభంగముకలుగకుండా సా గించెననియు ఇట్లుజరిగిన అయిదారుదినా తర్వా త లీదలకన్న దానముజరుగుచుండగా కొందరుము స్లిములు లాఠీలతోవారిపైబడిరనియు కొందరికి దెబ్బలతగిలెననియు ఆందొక స్త్రీ అపాయస్థితి లోనున్నదనియు, ఒకనిని పోలీసువారుపట్టుకొ న్నారనియు ఇంకనుభయోత్పాతములను బెది రింపులుజరుగుచున్నవనియు హిందూప్రజామండ లికార్యదర్శిగారు తెలుపుచున్నారు

పోతనాంధ్ర గ్రంధాలయం

సాభాలకొలాకాలో నర్సంపేట గోవిడు శ్రీ పోతనాంధ్రగ్రంధాలయకార్యదర్శి శ్రీయుత చలపాటి వెంకటేశ్వరరావుగారు ౯ మాసము లు చాలాఉత్సాహముతో కార్యదర్శిపనిచేసి యున్నారు వారిశత్రువులు వారికిఅన్యాయంగా అపకీర్తి పాలుచేస్తూయున్నారు గోలకొండపత్రి కలో వీరివిషయము ఒకప్రకటనగ౨౯ఖుర్దాదున ప్ర కటించినారుఆట్టిప్రకటనలో సత్యముయేమా తం లేదు వారుచాలఉత్తములు ఇప్పుడువిషయం రెండ వకార్యదర్శిగారినియమించినాము వారుతమవ ద్దనిలువయున్నడబ్బు వెంటనేఇచ్చియున్నారు లెక్కలుకూడా సరిగాయిచ్చియున్నారు చం దాదారులలోఅనేకులు చేరి చందాలుసకాలము నకుయివ్వక కార్యదర్శిపై నేరములుమోపుచు న్నారు, గ్రంధాలయము మంచిఅభివృద్ధికలలో వున్నది కానిచందాలుయెవ్వరు యివ్వటంలేదు ఇకనైన సకాలంచందాలుచెల్లి చి గ్రంధాలయ ము వృద్ధికితేగలరని ఆశించుచున్నాము

ఇట్లు
గ్రంధాలయాధ్యక్షుడు

గ్రామపునర్నిర్మాణము

కేశవయ్యంగారిసూచనలు

నిజాంకాలేజి అర్థశాస్త్రాచార్యులును బహు గం థకర్తలును అర్థశాస్త్ర ప్రవీణులునుఅయిన యస్ కేశవఅయ్యంగారు ఒకచిన్న అందమైనఆంగ్లగ్రం థాన్ని ముద్రించినారు హైదరాబాదులో గ్రా మపునర్నిర్మాణాభివృద్ధి యెట్లుచేయవలెనుఅనువి షయాన్నిగురించివ్రాసినారు అందు వారీసూచన లుచేసినారు

౧. ౧౦ కోట్లరూపాయీలనుప్రత్యేకించి ఒ కఅభివృద్ధిసమితి యేర్పాటుచేయవలెను

౨- ఒకసూబాలో ౧౫౦ గ్రామాలనుఏరు కొని ౫ ఏండ్లప్రణాళిక యేర్పాటుచేసి ఒకగాఢ మైనఅభివృద్ధిపద్ధతిని ప్రచారముచేయవలెను

3 ఇందుకుగాను ఒకనిధిని ౫ కోట్లతోప్రా రంభించవలెను ఈ ౫ కోటను క్రొత్తనోట్లను ముద్రించి భర్తీచేసుకొనవలెను

౪ అయిదేండ్లలో ఒకసూబాలో ఈపనిపూ ర్తికరంగాకనిపించిన ఇంకొకసూబాలో పని ప్రారంభించవలెను

హరిజన హనుమజ్జయంతి

(ఒ-వి) లాలాగుడ, ఏప్రలు ౨౪

శ్రీరామభక్తుడగు హనుమంతుడు కిష్కిం ధానగరవాసులైన ఇతరులవలెనే హరిజనుడని ఒ కవిశ్వాసము సికింద్రాబాదులోని శ్రీయుత చ లపతిరావునాయుడుగారు సికింద్రాబాదులోనుం డే ఎక్సైట్ అదిహిందూగ్రామాంత్యమున అనే కసంవత్సరాలనుండి పూజాదులులేక పడియున్న శ్రీఆంజనేయులవారివిగ్రహమును పునరుద్ధ రింపజేసినారు దీనికిదేవాలయమునిర్మించుటకై సి కింద్రాబాదు కంటోన్మెంటుబోర్డుసభ్యులగు సి రంగాచారి, సాల్వేసరామయ్యగారలును డాక్ట రు ఏ జి నారాయణరావు బాలకృష్ణారావు ఆ రిగరామస్వామి శ్యామారావుమొదలయినవార లు ౧౯౩౯ సంవత్సరములో వ్యాఖ్యానమిచ్చిరి

ఈఏడు ఏప్రిలు ౬ వతేదినుండి ౨౦ వతేదివ రకు ఈదేవాలయమందు హనుమజ్జయంతి హరికథ లు భజనకాలక్షేపములు నగరకీర్తనలతో జరు పబడినది ౧౧ వతేదినస్వామిఎతాకమును శ్వే తాశ్వముపై నవర్ణవీధులలోకూడ ఊరేగించినా రు రావుబహదర్ ముస్త్యాల వెంకటకిష్టయ్యగా రిపుత్రులగు హనుమంతరావుగారు ఈఊరేగింపు నకైశ్వేతాశ్వమునుగ్రహించిరి అయిదారువం దలబీదలకు అన్నదానముతో ఉత్సవములు పరిస మాప్తములైనవి

లాతూరు ఆర్యసభ

హైదరాబాదు(దక్కన్) ఏప్రిలు౨౦

లాతూరులో ఆర్యసమాజసభజరిగెను దాని లో పాల్గొనుటకు పండిత వినాయకరావు బారిస్ట రుగారును దత్తాత్రేయప్రసాదుగారునువెళ్ళియుం డిరి ఆచ్చటినుండి సభావంతరము వారు తిరిగి వచ్చినారు

గ్రంధాలయ వార్షికోత్సవము

స్వ వి) సదాశివపేట ఏప్రిల ౨౩

ఇక్కడిఆంధ్రవిజ్ఞాన గ్రంధాలయ వార్షికో త్సవము ౨౨-౪ ౪౧ తేదిన సుకుంట్ల వెంకటే శ్వరరావుగుప్తగారి యధ్యక్షతక్రిందజరిగెను ఈ యుత్సవమున అన్నిపక్షములవారు పాల్గొనిరి ప్రార్థనానంతరము శ్రీచిందుముల రామచంద్ర రావుగారు "గ్రంధాలయ" విషయమైవిపులము గనుపన్యసించిరి ఎమ్మట శ్రీచిదిరేమఠము వీరభ ద్రశర్మగారు విద్య-భాషాపరిజ్ఞానము అనువిషయ మునుగూర్చి బాగుగమాట్లాడిరి వారుసంస్కృత భాషయొక్క ఉత్తమత్వమును సాధారణముగ నిరూపించి అందన్నుప్రోత్సహించిరి పిమ్మట ఇత రు లనేకులు, గ్రంధాలయములగురించిమాట్లాడిరి సభ జయాంతముగ ముగిసెను

అధ్యక్షులవారితోపాటు విజయముచేసిన ప్ర ముఖులగు శ్రీయుత మందుముల రామచంద్రా రావుగారు (ఆంధ్రమహాసభాధ్యక్షులు) శ్రీ చిల రామచంద్రారావుగారు శ్రీయుత కంది శ్రీనివా సరావు కీలు శ్రీయుత కంది కిషన్‌రావుగారు దేశముఖ్ శ్రీయుత చిదిరేమఠం వీరభద్రశర్మ గారు (విభూతిపత్రికాధిపతి) శ్రీయుత చిపుకల అప్పయ్యశాస్త్రిగారు (దివ్యవాణి పత్రికాధిపతి) శ్రీయుత మాణిక్యరావు గారు శ్రీయుత ఆళ్వారుస్వాములవారు దేశోద్ధారకగ్రంథమాలా ధిపతిగార్లకు స్వాగతమొసగిరి

అధ్యక్షులవారు పీఠమునదీష్టించినతోడనే మ హాఘనతవహించిన నైజాంప్రభువరేణ్యుల మాత గారు స్వర్గమునలంకరించుటచే ప్రజలందరికినికలి గిన విషాదమును తెలియుచ్చుచు విషాదప్రకటన తీ ర్మానము ప్రవేశపెట్టిరి ప్రజలందరుభక్తితోలేచి ని లబడి విషాదముప్రకటించుచు తీర్మానమునంగీక రించిరి

హైద్రాబాదునుండి విజయముచేసిన ఆంధ్రమ హాసభాధ్యక్షులగు శ్రీయుత మందుముల రామ చంద్రారావుగారు గ్రంధాలయోద్దేశములను ఆంధ్రమహాసభకున్న గ్రంధాలయములకున్న గల సంబంధములను ప్రజలకర్తవ్యములనుగురించి విపు లముగావివరించిరి చిక్కుపల్లి రామచంద్రారావు గారుగూడ ఉపన్యసించిరి అంతటితో ఉదయం గం౧౧-౨౦ల సభసమాప్తచేయబడెను

మధ్యాహ్నం శ్రీయుతలు చిదిరెమఠం వీరభ ద్రశర్మ చిపుకల అప్పయశాస్త్రి జీ రామారె డ్డి కీయ కంది శ్రీనివాసురావువకీలు ఆళ్వారు స్వామి మాణిక్యరా బచ్చు రామన్నగుప్త వీరుపాక్షప్పస్వామిగార్లు గ్రంధాలయాభివృద్ధి కివసరమగు విషయములనన్నింటిని విపులముగా విశదీకరించిరి

(౬ గృహములు పరశురామప్రీతి)

(విలేఖరి) జగ్త్యాల, ఖుర్దాదు

౨౨౧౧ భరువారు శుక్రవారము ఉదయము ౯గంటలనుండి ౧౧-౨౦వరకు (౬)గృహములవలు దిశలయందు అగ్నికోపాలుతియర్యేను ప్రతిచోట జేలజనముమూగి చల్లార్చప్రయత్నములుచేసిరి తే నిచో గ్రామమంతయు భస్మీ ఋలము-యిరుయుం డెడిదే ఈగృహములుకాలుటకు హేతువేమో యింతవరకు బోధపడుటలేదు

ప్రభాత్ చిత్రం—

పడోసీ

ప్రారంభం నేటిరాత్రి! ‖ డైరెక్టర్ శాంతారాం

హిందూముస్లిముల యందైకమత్యమునెలకొల్పు

మహోత్కృష్టఆశయము గల్గినకథానిక.

స్నేహబంధము విడదీయరానిదేనా?

రాకుర్ మీర్జాల స్నేహమెట్టిది?

వారిజీవితమెట్లుగడచినది?

దానిపరిణామమేమి?

చూడండి

పడోసీ

నిషాత్ సినిమా

పూర్వపుసెంట్రల్

హి ఘ వ. నిజాంస్టేటు రైల్వేవారు

ఘనతవహించిన వైస్రాయిగారి, యుద్ధనిధిసహాయమునకు పాత లోహములను కూడబెట్టుటకు ఏర్పాటుచేయుచున్నారు.

యుద్ధమునకు
పాతలోహములు
కావలెను

హి ఘ వ నిజాంప్రభువుగారి జాగీరుదారులు, ఉద్యోగులు, వర్తకులు, రైతులు,యింకా ఇతరులును పాతలోహములను పోగుచేసి అట్లు పోగుచేయుట కనుజ్ఞ ఇవ్వబడిననైజాంస్టేటురైల్వే స్టేషన్ మాస్టరులకు యివ్వాడి

పాతలోహములు ఉచితముగా స్వీకరించబడును అట్లుస్వీకరించినదాని విలువకు ఒక ప్రత్యేక రసీదు ఇవ్వబడును లేక

ఈక్రిందనుదహరించిన ధరలప్రకారము కొనబడును-

ఇనుము,ఉక్కు—మణుగు ౧కి రు 0-12-0

రాగి,ఇత్తడి,అల్యూమినము }
తుత్తినాగము } మణుగు౧కి రు 15-0-0

ఉచితముగా ఎంతతక్కువయిన లోహములనుగూడ అంగీకరింపబడును కాని ఖరీదుకోరినవుడు ౧౦మణుగులకు తక్కువయున్న ఇనుము,ఉక్కునకున్ను, ఒక మణుగుకుతక్కువయున్న రాగి,ఇత్తడి, అల్యూమినము, తుత్తునాగములకు డబ్బుయివ్వబడదు

సంవత్సరము చందా
౬ పావలా రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండియాకు
సం॥ చందా
౫-౮-౦ కలదు.
పాతపత్రికలు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** **Hyderabad-Dn** **Thursday 1 st May, 1941** *Number* **99**

ఆంధ్రమహాసభాధ్యక్షుల వారిపర్యటన

తేదిగల ఖుర్దాదు ౧౩౫౦ ఫస్లీనాడు హైదరాబాదునుండి ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీమందుముల రామచంద్రరావుగారు, స్థాయిసంఘకార్యదర్శియగు శ్రీ చిక్కేపల్లి రామచంద్రరావుగారు జిల్లాసంఘకార్యదర్శియగు శ్రీ డి. రామారెడ్డిగారు కలసి ఇబ్రాహింపట్నం తాలూకా జిల్లాలోని పెద్దమంగళారము గ్రామమునకు పర్యటనకై ఏతెంచిరి. వారిచట హరిజనవాడకు వెళ్లి హరిజనులఆర్థికస్థితి వారికిబట్టి భూమిని వగైరాలకల్ల ఏమైన ఇబ్బందులున్నవా యను సంగతులు వారితో తెలిసికొనిరి. ఇచ్చటహరిజనవాడ చాలపరిశుభ్రముగానుండి, వారిగృహములు, దారు, పరిశుభ్రముతో నున్నందుకు అధ్యక్షులవారు హరిజనులను అభినందించిరి. రైతులతో కలసికొనిరి, జమాబందీమున్నగు మామూళ్లసందర్భమునవారికి కలుగుచున్న కష్టనష్టములను శ్రద్ధగా వినిరి. సాయంత్రము ౬ గంటలకు స్థానికగ్రామస్థులు పరిసరగ్రామవాసులును సుమారు ౫ వందలమంది సమావేశమైరి, అధ్యక్షులవారి పరిచయముతో పరిచయవాక్యములు తెలిపినపిదప స్థాయిసంఘకార్యదర్శియగు శ్రీ చిక్కేపల్లి రామచంద్రరావుగారు తాలూకా ఆంధ్రజన సంఘ స్థాపనఅవసరమునుగురించి విపులముగా మాట్లాడిరి. పిదప అధ్యక్షులవారు ఆంధ్రమహాసభాశయములను దానినిర్మాణపద్ధతులను కార్యవిధానమును జేర్చి యందరికి ముఖ్యముగా రైతులకు ఏవిధముగా సహాయపడుచున్నదో తెలుపుచు తాలూకా సంఘస్థాపనచేసి తాలూకావారంతా సభ్యులుగా చేరి తమతమఅవసరములు, కష్టములలో ఈసంఘమువల్లలాభముపొందవలెనని ప్రబోధించిరి, తరువాత జిల్లాసంఘకార్యదర్శియగు శ్రీ డి. రామారెడ్డిగారు తాలూకాసంఘము ఎన్నికఅకుస్థానికుల సహాలోచనతో పెద్దలను ప్రతిపాదించిరి. ఏకగ్రీవముగా కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొబడెను.

భోజనానంతరము అధ్యక్షులవారు తమసహచర్యులతో రాత్రి ౯ గంటలకు బయలుదేరి తిరిగి హైదరాబాదు ప్రవేశించిరి—

ఖమ్మంతాలూకా ఆంధ్ర జనసంఘ దుస్థితి

ఈతాలూకాలో కొన్ని సంవత్సరములక్రితం ఆంధ్రజనసంఘం, స్థాపితమైయుండెను. కాని, ఆదియొట్టినిర్మాణ కార్యక్రమమును సాగింపయత్నింపలేదు, అంతేగాక ఒకఖమ్మం, మరియు కార్యనిర్వాహకసభ్యులుండే పరిసరగ్రామాలు రెండుమూడింటిలో కొంతమందికితప్ప తదితరగ్రామములలో ఆంధ్రమహాజనసంఘమన నేమో తెలియదు, దానికి కారణం, తాలూకాసంఘనిర్వాహకులు పల్లెలు పర్యటనంచేయకపోవటమే తుదకు ఇన్ని సంవత్సరాలకు, యువకులు అధికోత్సాహలతో, నిర్మాణకార్యక్రమాన్ని జరపాలని, ప్రోత్సాహముగలవారై నూతనఎన్నికలు, జిల్లాసంఘానుమతిపైజరిపి నూతనకార్యవర్గమును ఏకగ్రీవంగాఎన్నుకొనిరి ఎన్నికల్లోపూర్వపుఅధ్యక్షులుగాని ఇతరకొందరుసభ్యులుగాని (ఇష్టములేకనో మరేఇతరకారణాన్నో) పాల్గొనక, తమపదవిమ ర్పింపలేదనిరి, ఇదికడువిచారము......... తిరుపరికొద్దిరోజులకే వూసపల్లిలోవరంగల్లుద్వితీయాంధ్రమహాసభ ప్రభుత్వముచే విధింపబడినషరతులనునిరసిస్తూఅపివేయబడెను, అంగుపై తాలూకాసంఘకార్యదర్శిగారు వ్యక్తిగతంగా ఒకప్రకటనచేశారు, దానిపైజిల్లాసంఘంనిరసిస్తూ తాలూకాకార్యనిర్వాహకవర్గాన్ని రద్దుజేశారనివిన్నాము రద్దుపరుపబడిన నూతనకార్యనిర్వాహకవర్గాన్నెందుల కెన్నుకోలేదు? అంతవరకు తాలూకాసంఘం అరాజకంగా నిర్మాణకార్యక్రమ రహితంగా యుండవలసినదేనా? యీ దుస్థితికిబాధ్యులెవరో తెలియరాకున్నది. వీటన్నిటికిగల కారణాల్ని తెలుసుకోజాలకనే, మాసోదరరైతులు అందోళనపడుచున్నాము త్వరలోజిల్లాసంఘం, దీనివిషయంలోసత్యాసత్యాల్ని ప్రకటించి మాఅందోళననివారిస్తుందని ఆశిస్తున్నాము— మరియు యీ ౨౦వ శతాబ్దంలోకూడ ఇట్లుసంఘాలు అరాజకంగాపడియుండుట చాలవిచారకరమని తెలియగోరుచున్నాము—

ఇట్లు
ఒక ఆంధ్రుడు

గౌలీగూడాభోగంవాడు

హైదరాబాదు గౌలీగూడాలోని హిందూ ప్రజామండలిశాఖాకార్యదర్శిగారుఒకవిజ్ఞప్తినివిధముగా నగరకొత్వాలుగారికంపుకొన్నారు:

"అనేకసంవత్సరాలనుండి గౌలీగూడప్రజలు తమవాడలోవున్న భోగముసానులను తొలగించవలెనని మొరపెట్టుకుంటూవచ్చినారు. ఈవాడలో రెండుఉన్నతపాఠశాలలున్నవి. అట్టిస్థానములో భోగముళాలలుకూడావుండడం చాలాచిత్రము. చిన్నచిన్నయువకులు చెడిపోవడమేకాకుండా దుర్మార్గులంతాయీవాడలో తిరుగుతూఉండడంవల్ల దేవతాదర్శనానికివెళ్లు హిందూస్త్రీలకు అవమానాలు, బూతుమాటలు, జరుగుతూఉండడంవల్ల వీధులలో స్త్రీలుతిరుగుట కష్టమైపోయింది. ఈవాడలోనికి వచ్చువారినిగురించి వివరించిచెప్పుటకష్టము, ఈ వాడును ఈ పీడ నుండి విముక్తిపొందించవలెనని కోరుచున్నాము"

ముదిరాజసభ

హైదరాబాదు (దక్కన్) ఏప్రిలు ౩౦

హైసభ శ్రీకృష్ణస్వామిముదిరాజుగారి అధ్యక్షతలో ౧౪,౧౫,౧౬ మే తేదీలలో జరుపుటకై ప్రభుత్వమువారుఅనుమతించినారు సభానిర్వాహకులువేడుకున్నారని వినవచ్చినది.

సత్యాగ్రహులు స్థానికసంస్థలు

[స్వకీయవిలేఖరి]

స్థానికసంస్థల సభ్యులు ఒకపర్యాయము సత్యాగ్రహముచేసిన పిమ్మట, అరెస్టుచేయబడిన చేయబడకపోయినను స్థానికసంస్థలోని కాంగ్రెసుపార్టీసభ్యత్వము అంతరించును, వారురాష్ట్రకాంగ్రెసుసంఘ ప్రత్యేకఅనుమతిలేనిదే సాధారణసమావేశములకుగాని, స్థానికసంస్థమీటింగులకుగాని హాజరగుటకువీలు లేదనిఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘమువారు అన్నిజిల్లాసంఘములకు సర్క్యులరును జారీచేసిరి.

అష్టమాంధ్రమహాసభ రైతులకష్టాలు

ప్రతిసంవత్సరమువలెనే యీసంవత్సరముకూడ ఆంధ్రమహాసభ జరుగబోవుటకు సిద్ధమైయున్నది. యీమహాసభయెన్ని సంవత్సరములనుంచి సమాశమై పనిచేయుచున్నను గ్రామములలోని బీదరైతులకష్టములకేమియు విచ్ఛిత్తి కలుగుటలేదు. ఈమహాసభానాయకులందరును చాలవరకు గ్రామాధికారులు, వ్యాయవాదులునైయున్నారు దాదాపువీరందరును పట్టణవాసులైయున్నారు వీరువారీబీదరైతుల మొరలాలకింపరు. గ్రామములలోనిబీదరైతులు, శ్రమజీవులునువిద్యావంతులై ఆంధ్రత్వమననేమో, ఆంధ్రమహాసభ నిర్వహింపవలసిన ధర్మమలెవ్వియో తెలిసికొ గలిగినచో యీగ్రామాధికారుల యాటలుసాగనేరవుగదా! నాయకులుకొద్దిమందిపట్టణవాసులై మహాసభలలోనాయకులమనుకొనుచున్న గ్రామాధికారులు కొందరో అక్రమపద్ధతులపై పన్నులనువసూలుచేసి పీడించుచున్నారు అక్రాపుబల్లాజిల్లాలో గ్రామాధికారుల నిరంకుశప్రవర్తనముల కడ్డేలేకున్నది. ఇవన్నియుప్రజలు విద్యాహీనులగుటవల్లనే సంభవించుచున్నవి, గ్రామములలోవిద్యావ్యాప్తియెంతవరకుజరుగుచున్నదో ఏనాయకులయిన విచారించిరా? పల్లెలయభివృద్ధికై, ముందుగ, మద్యపాననిరోధము, విద్యావిద్యాప్రచారము, తరువాత రైతుల ఋణబాధానివారణము, అత్యవసరములు, కావలెజరుగబోవు మహాసభలోనైనను యీవిషయంశములను గురించి నాయకులుచర్చించిగ్రామజనులనుద్ధరించగలరనియాశ,

ఇట్లు
ఒకపల్లెటూరి ఆంధ్రుడు,

శివాజీజయంతి

హైదరాబాదు (దక్కన్). ఏప్రిలు౩౦

౨౭ ఏప్రిల్ నాడు హైదరాబాదులోని రామమందిరములో శివాజీమహారాజుగారి జయంతిసభ జరిగెను. మందిరమంతయు సభ్యులతోక్రిక్కిరిసియుండెను. శివాజీ పటానికి పూలదండలంకరించిరి తర్వాత వై.డి.జోషిగారు శివాజీజీవితచరిత్రమునుగురించి విపులముగా చెప్పి "అతనిజీవితమునుండి మనము నేర్చుకొనవలసినదర్శములను నిరూపించిచెప్పిరి. శివాజీ హిందూమతోద్ధారకులు. ఇతరమతములలోనికిలాగబడిన హిందువులను మరల హిందూమతములోనికి శుద్ధిగావించి స్వీకరించిరి. అతనికిమాతృభాషపై చాలఅభిమానము. మరాఠాభాషనుద్ధరించెను. మనము ఆతనివలెనే మనమాతృభాషలను ప్రేమించవలెను.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సభ

హైదరాబాదు(దక్కన్) ఏప్రిలు౩౦

హైసభయొక్క సాంవత్సరికోత్సవము జరుపుటకై ఉత్సాహపూరితమైన ఏర్పాట్లుచేయుచుండిరి. కానియిటీవల మాదిరెదక్కన్ హాజరగామరణమువలన "చహల్లుం" వరకు సభను జరుపుటసమంజసమని తాత్కాలికముగాసభనుఆపినారు తర్వాతసంగతియేమో?

శోక ప్రస్తావము

౧౦ఏప్రిల్ ౧౯౪౧ తేదిన ప్రసిద్ధవిద్యాంసులు నవీనరాగి శ్రీమాక్ సర్వదానంద స్వాములవారు గ్వాలియర్ స్టేటులో స్వర్గవాసులైరి. వారిమరణము భారతీయాదర్శసన్యాసులలో ఒకలోపించిరి ఇట్టువారిలోపము చాలావిచారకరమైయున్నందుకు నేడు ఇచటసమావేశమైన ఆర్యసమాజము దుఃఖమును వెల్లడించుచు పరమేశ్వరుని ప్రార్థించిరి.

ఆర్యసమాజము

చైత్రబహుళ౩ నాడు శ్రీమతి రాణి నిజాము గారు పరలోకగతులైనందుకు మహాదుఃఖమును వహించిన నిజాం ప్రభువరేణ్యులకు చాలాదుఃఖము కలిగినది. ఈదుఃఖము ప్రజలకు సమానముగా కలిగినది. ఈమా దుఃఖమును ప్రకటించుచు శ్రీమాతగారియాత్మకు సదగతి లభించచేయుటకు గానుపరమేశ్వరుని ప్రార్థించుచున్నాము" అని తీర్మానమును ఈసభవారామోదించిరి.

వైదిక బాలికా ధర్మ పాఠశాల

విక్రమసం॥ ఫాల్గుణశుగనాడు కార్యకారిణీ సభవారు నిర్ణయించినప్రకారం వైదిక బాలికా పాఠశాల పరీక్షలైనపిమ్మట వైశాఖమాసము సంపూర్ణముగా శలవు యివ్వబడినది. పాఠశాల బాలికలు హుజూర్ నగరు తాలూకా మద్దిరాల గ్రామములో ౧౬-౧౭-౧౮ తేదీలందు జరుగబోవు అష్టమాంధ్రమహాసభకు వెళ్లుటకుగాను సిద్ధముగ చున్నారు.

బెంగ దటి కేజ తరువాయి

బ్రిటిషుసేనలు మొదట్లో తెగలవారు ఉండే ప్రదేశమునకు కేంద్రముగుమాటిని ఏప్రిలు ౨౭వ తేదిన ఆక్రమించినవి. ౨౮వ తేది నాటికి అబిసీనియా దేశభక్తదళమువారు ఎఱ్ఱసముద్రపురేవుఅగు అస్సాబు ఓడరేవుపట్టణమును భేదించి, ఇటాలియసేనలు తూర్పువైపు ధానకిల్ ఎడారిలోకి పోకుండఅటంకపెట్టుచున్నారు. శత్రుసేనలు అస్మారామీదుగా ఉత్తరముకైపుపారిపోవుచో కెరెనుండి దక్షిణంగా నడచుచున్న బ్రిటిషుసేనలను ఢీకొనవలసివచ్చును. అబిసీనియాలో మెకాలైనిమికాలేనుదాటి పోవుచున్న బ్రిటిషుపదాతిసేనలు అంబాఅలాగికైపు నాలాదూరముదాటినవి. అసోసా, గాంబీల్లాప్రదేశములలోకూడ బ్రిటిషు పదాతిసేనలసంచలనము ఎక్కువగానున్నది.

ఇంకొకగమనించదగిన విశేషమేమనగా ఏప్రిలు ౧౯వ తేదిరాత్రి ఒకబ్రిటిషుసైనికదళము బార్డియాలోనికి అక్కడశత్రువులగనుకను ఉపయోగించుకొర్యములనుపాడుచేసిరి. ఒకనంతెన ఎగరగొట్టబడెను. యుద్ధసామగ్రి తగులబెట్టబడెను. బార్డియాతీరమందుండిన నాలుగుతుపాకుల ధ్వంసము చేయబడినవి. అట్లుధ్వంసముచేయుటకువచ్చిన బ్రిటిషుసైనికులనందరిని ఇటాలియులు ఖైదుచేసితిమనుచున్నారు. కాని బ్రిటిషువారు తమవారిలో చాలమంది సురక్షితంగా వాపసువచ్చినట్లుచెప్పినారు. ౩౦ మందిమాత్రమే శత్రువశమైరట.

ఇకవిమానాలదాడులసమాచారము ఈదాడులసంగతినిచెప్పుటకుముందు ఒక విచిత్రమును చెప్పెదము. ఏప్రిలు ౨౦ వ తేదిన టోబ్రుకునువెలుపల జర్మనులశతఘ్నులు ఇటాలియులపై దెబ్బలనుకొట్టినట్లుఅమెరికావార్త చెప్పుచున్నది.

ఏప్రిలు ౨౧ వతేదిన బ్రిటిషువిమానాలు లిబియాలో దెర్నా, గజాలాలలో విమానాశ్రయములపై బాంబులనువేయుటచే చాలనష్టములు కలిగినవి, కొందరికిగాయములైనవి. క్రిందఉండినవి మానములలోకొన్ని ములుపాడైనవి. బార్డియా, కాపుజోలపైకూడ బాంబులువేయబడినవి. కొన్నిబ్రిటిషువిమానములు పహరాచేయుచున్నప్పుడు అడ్డువచ్చిన ఒకజర్మనువిమానము క్రిందకూల్చబడెను. ఆపోరాటంలో ఒకబ్రిటిషువిమానము పాడయ్యెను. ట్రిపోలిహార్బరుపై ౨౦ వతేది రాత్రికూడ బాంబులువేయబడెను.

ఏప్రిలు ౨౨ వతేదినటోబ్రుకుపై బ్రిటిషువిమానాలు అనేకజర్మనువిమానములనెదుర్కొని, వాటిలో ౯ విమానాలను క్రిందకుకూల్చినవి. మూడు బ్రిటిషువిమానాలుపాడైనవి. ట్రిపోలి హార్బరుపై మరలిఈరోజుకూడ బాంబులు వేయబడెను. ఏప్రిలు ౨౨వతేదిన బెంఘాజీపైబాంబులువేయబడినవి దెర్నాలోక్రిందఉండిన శత్రువిమానాలపైనను, సిరెనైక్ లో శత్రుసేనలమోటారుకారులమీదను, దోడెకనీసుదీవులలో కాలాటోవిమానాశ్రయముమీదను, రోడ్సుహార్బరుమీదను బ్రిటిషువిమానాలు ౨౨ వతేదినబాంబులనువేసినవి.

ఏప్రిలు ౨౪ వతేదిరాత్రి బెంఘాజీపైబ్రిటిషువిమానాలు బాంబులనువేసినవి తిరిగిఉచ్చుమ అమయులియార్ గబ్ వద్ద కొన్ని శత్రునౌకాలపై బాంబులనువేసినవి.

జర్మనీపై బ్రిటిషువిమానాలదాడులు

బ్రిటిషువిమానాలు ఏప్రిలు ౨౪వతేదిరాత్రి వాయవ్యజర్మనీలో ఇమెన్సురేజవద్ద యలెక్ట్రిక్ పవర్ స్టేషనుమీదను, హాలెండువారిదగు ఒకదీవిలోని వైర్లెస్ స్టేషనుమీదను, హాలెండుసముద్రతీరమందలి ఓడలమీదను, బ్రెస్టువద్ద రెండుయుద్ధనౌకలమీదను బాంబులనువేసినవి. ఒకబ్రిటిషు విమానముతిరిగిరాలేదు ౨౫వతేదిరాత్రి బ్రిటిషువిమానాలు వాయవ్యజర్మనీలోని నౌకాశ్రయాలమీద బాంబులనువేసినవి. బర్లినునగరంమీదకూడ బాంబులనువేసినవి. ఆనాటిపగలు నార్వేసముద్రంలో ఒకఓడపై బాంబులువేయగాఅదిమునిగెను. నార్వేతీరానికి సమీపంలో ఒకదీవిపై వైర్లెస్ స్టేషనుభగ్నముచేయబడెను. ఉత్తరఫ్రాన్సుపై తిరుగుచు అక్కడివిమానాశ్రయాలలోని జర్మనువిమానాలపై మరతుపాకులదెబ్బలనువేసెను. వియూలేరాప్రదేశంలో ఒకశత్రుసామగ్రి సరఫరానౌక ముంచివేయబడెను. ఆపగలు, రాత్రిదాడుల నుండి మూడు జర్మనువిమానాలు తిరిగిరాలేదు,

ఏప్రిలు ౨౬వతేదిపగలు ఉత్తరఫ్రాన్సుపై బ్రిటిషువిమానాలుతిరిగినవి. వాటిలోరెండు తిరిగిరాలేదు, ఆరాత్రికీలులోనౌకాశ్రయములు,బర్లినుయందమున్న కుబాటీపై బ్రిటిషువిమానాలు బాంబులేసినవి. రోటర్ డాంలో పెట్రోలుఖజానాలపైబాంబులువేయబడినవి, రాత్రిపూట రెండు విమానాలుతిరిగిరాలేదు.

బ్రిటనుపై జర్మనుల దాడులు

ఏప్రిలు ౨౪వతేదినుండి ౨౭వతేదివరకు బ్రిటనుపై జర్మనులవిమానాలదాడులలో గొప్పవిశేషములు లేవు. ఏప్రిలు ౨౪వతేదిరాత్రి దక్షిణఇంగ్లాండులో ప్లిమత్ అనుపట్టణంపై తక్కినచోట్లలోకంటె ఎక్కువతీక్ష్ణమైనదాడి జరిగెను అనాడు ఉదయం బ్రిటిషువిమానాలు ఒకశత్రువిమానమును క్రిందికికూల్చినవి. ౨౫వతేది రాత్రికూడ అనేకచోట్లదాడులుజరిగినవిగాని ఈశాన్యఇంగ్లాండులో దాడి చాలాతీక్ష్ణమైనది. దానివల్ల కొంతనష్టముజరిగెను. ఏప్రిలు౨౬వతేదిరాత్రి మెర్సీపై

ఏప్రిలు ౨౭ వతేదిరాత్రి జర్మనీలోనివహంబర్గుమీద తక్కినచోట్లపైకంటె ఎక్కువతీవ్రమైనదాడిజరిగెను. యింకనున్నగు ఇతరచోట్లపైగూడ బాంబులువేయబడినవి. ఒకశత్రునౌకసముద్రంలో ముంచివేయబడెను.

మధ్యాహ్నమునుండి బ్రిటిషువిమానాలు తిరిగి రాలేదు. దుమ్ముధూళిమయమైనను. దానితర్వాత తీవ్రమైనపోట్లాటలు జరిగినవి. ఎక్కువ తీక్ష్ణమైన దాడులుజరిగినవి. ౨౫వతేదిన రెండు జర్మనువిమానాలు క్రిందకూల్చబడెను.

ఏప్రిలు ౨౬వతేదితో అంతమగువారంలో ౧౩జర్మనువిమానాలుక్రిందకూల్చబడినవి.ఒక్కబ్రిటిషువిమానమైననునష్టముకాలేదు. మార్చినెలలో ౧౦౦ శత్రువిమానాలు క్రిందకూల్చబడినవి.

జర్మనుల దాడులలో పగలు చిమ్ముబాంబులవల్ల బ్రిటనులో చాలనష్టములుకలుగుచున్నవి. అందువల్ల ఈనష్టములను. ఈ ప్రజలనురక్షించుటకై ఇపుడు అట్టిమంటను వెంటవెంట చల్లార్చుటకై ౧౬ ఏండ్లు మొదలుకొని ౬౦ ఏండ్లలోపలివయస్సుగలవారినందరిని నియమించుటకేర్పాట్లుచేయుచున్నారు.

భగవద్రామానుజ శంకరజయంతులు

హైదరాబాదు నగరము సీతారాంబాగులో శ్రీవైష్ణవగ్రంథనిలయమునందు వృషసంవత్సర వైశాఖశుద్ధ౫ గురువారం. ౬ శుక్రవారములలో జయంతులు జరుపబడును.

గురువారం ఉదయం ౭గంటలకు నిలయమున ఆచార్యులఅర్చనరి వేదపారాయణములు-సాయంకాలము ఆదేప్రకారం జరుగును. శుక్రవారం ఉదయం౭-౮ అర్చన వేదపారాయణం. సాయంకాలం ౫గంటలకు శ్రీమాన్ పంచాంగం వెంకటాచార్యులగారి అధ్యక్షతక్రింద రామానుజాచార్యుల జీవనచరిత్రనుగూర్చి శ్రీమాన్ వేదాల రామానుజాచార్యులగారు శంకరాచార్యుల జీవనచరిత్రను గూర్చిబ్రహ్మ.శ్రీ అడ్లూరు సీతారామశాస్త్రిగారు భక్తిప్రపత్తి యోగములను గూర్చి శ్రీమాన్ గంగిపురం నరసింహాచార్యులగారు ఉపన్యసింతురు.

చందాదారులకు మనవి

చందాదారులు మా కార్యాలయమునకు జాబులు వ్రాయునప్పుడు, మనిఆర్డర్లు పంపునప్పుడు తమ చందానెంబరు వ్రాయుటయందు తగుశ్రద్ధగొనుటలేదు. చందా నెంబరు వ్రాయనిది వెంటనే జవాబీయుటకు వలనుపడదు. కాన చందాదారులెల్ల ముఖ్యముగ గమనింపకోరెదము.

మేనేజరు, గోలకొండపత్రిక

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor S. Prathapa Reddy B. A. B. L.